నాలాయిర దివ్య ప్రబంధంలో తిరుమాలిరుంశోలై పాశురాలు

విన్నపమ్

నాలాయిర దివ్య ప్రబంధంలో తిరుమాలిరుం శోలై క్షేత్రాన్ని, ఆ క్షేత్రంలో ఉండే సుందర బాహు స్వామిని కీర్తించే పాశురాలు భావాలతో పాటు ఈ క్రింద భాగవత లోకానికి సమర్పించ బడుతున్నాయి. ఈ క్షేత్రానికి సంబంధించి పాశురాలు ఎన్ని ఉన్నాయి? అవి ఏవి? అనే విషయం గురించి వేరు వేరు అభిప్రాయాలు వేరు వేరు గ్రంథాలలో కనిపిస్తున్నాయి. కొన్ని గ్రంధాలలో ఈ క్షేత్రాన్ని కీర్తించే పాశురాల సంఖ్య 117 అని, మరికొన్నింటిలో 127 అని చూపబడ్డాయి.

ఇక్కడ కనిపించే ఈ తేడా ముఖ్యంగా తిరువాయ్ మొళి ప్రబంధంలోని. "మున్నీర్ ఞాలమ్ పడైత్త" అనే దశకంలోని పాశురాల విషయంలో ఉండే అభిప్రాయ భేదాన్నిబట్టి వచ్చి ఉండవచ్చు ఈ దశకంలో ఉండే పాశురాలు కూడా తిరుమాలిరుం శోలై క్షేత్రంలో ఉండే స్వామి అనుభవానికి సంబంధించినవి అనే భావించడానికి ఈడు వ్యాఖ్యానంలో కొన్ని సూచనలు ఉన్నాయి. నిజానికి ఈ దశకానికి ముందున్న "ముడిచ్చోదియాయ్" అనే దశకంలో కూడా ఎక్కడ ఏ పాశురంలోనూ తిరుమాలిరుం శోలై అనే పదం కానీ, సుందరబాహుస్వామిని సూచించే పదం కాని కనిపించదు. కానీ, ఈడు

వ్యాఖ్యానాన్ని, ఆ విధంగానే, మణవాళ మహామునుల తిరువాయ్ మొళి నూత్తందాది ప్రబంధంలో ఈ దశకానికి సంబంధించిన పాశురాన్ని గమనిస్తే ఈ దశకం సుందరబాహు స్వామి అనుభవానికి సంబంధించినది అని స్పష్టంగా తెలుస్తుంది. ఆ విధంగానే, ఈ దశకానికి తరువాత ఉన్న "మున్నీర్ ఞాలమ్ పడైత్త" అనే దశకంలో కూడా సుందర బాహు స్వామికి సంబంధించిన ఆళ్వారుల అనుభవం కొనసాగుతూ ఉన్నదని మనం భావించే అవకాశం ఉన్నది. "తెఱ్కు త్తిరుమలైయిలే నిఱ్కిఱ నిలైయై అనుభవిక్క క్కోలి పెఱ్ఱాదే, నోవు పట్ట ఇవరై" (దక్షిణ దిక్కులో ఉండే తిరుమల అయిన తిరుమాలిరుం శోలై క్షేత్రంలో ఉండే సన్నివేశాన్ని అనుభవించాలని ఆశపడి, అది పొందలేక బాధపడిన వీరిని) అనే ఈడు సూక్తిని గమనించాలి. ముడిచ్చోదియాయ్" అనే దశకంలో ఆళ్వారులు సుందర బాహు స్వామి దివ్య. మంగళ విగ్రహ అనుభవాన్ని పొందారు. అయితే, ఆ అనుభవం పరిపూర్ణంగా తాము పొందలేనందున కలిగిన ఆర్తిని తరువాతి దశ దశకం అయిన "మున్నీర్ ఞాలమ్ పడైత్త" అనే దశకంలో వ్యక్తం చేస్తున్నారు అని ఈడు వ్యాఖ్య. ఇందువల్ల ఈ దశకంలో కూడా సుందర బాహు స్వామి అనుభవం అనువృత్తం అవుతున్నది అని చెప్పవచ్చు కదా.

ఈ విధంగానే మరి కొన్ని పాశురాల విషయంలో కూడా అభిప్రాయ భేదం కనిపిస్తూ ఉన్నది. ఉదాహరణకు తిరువిరుత్త ప్రబంధంలోని 50 వ పాశురం తిరుమాలిరుం శోలై దివ్యదేశానికి సంబంధించినదిగా కొన్ని గ్రంథాలలో చూపబడింది, కానీ, పూర్వాచార్య వ్యాఖ్యానాలలో ఎక్కడా కూడా దీనిని బలపరిచే వివరణలు కనిపించవు. ఈ విధంగానే మరికొన్ని పాశురాల విషయంలో కూడా అభిప్రాయంలో తేడాలు కనిపిస్తున్నవి.

ఈ క్షేత్రంలోని స్వామిలో నమ్మాళ్వారులు భక్తవ్యామోహం అనే గుణాన్ని తిరువాయ్ మొళి ప్రబంధంలోని "తిరుమాలిరుమ్ శోలైమలై"(10–7) అనే దశకంలో అనుభవించారు.

ఇప్పుడు, ఈ క్షేత్రానికి సంబంధించిన పాశురాలు వాటి తాత్పర్యంతో సహా చూపబడుతున్నాయి.

***

విషయసూచిక

పెరియాళ్వార్ తిరుమొళి :..... 1

నాచ్చియార్ తిరుమొళి:..... 18

పెరియ తిరుమొళి:.....23

తిరుక్కుఱుమ్ దాణ్డగమ్: 38

తిరునెడుందాండకమ్: 39

ఇరణ్డామ్ తిరువందాది: 39

శిఱియ తిరుమడల్:..... 40

పెరియ తిరుమడల్:..... 41

తిరువాయ్ మొళి:.....42

పెరియాళ్వార్ తిరుమొళి :

1) ఉన్నైయుమ్ ఒక్కలైయిల్ కొణ్డు తమిల్ మరువి ***
ఉన్నోడు తంగళ్ కరుత్తాయిన శెయ్ దు వరుమ్ *
కన్నియరుమ్ మగిళ్ క్కణ్డవర్ కణ్ కుళిర *
క్కట్రవర్ తెట్రివర పెట్ర ఎనక్కరుళి **
మన్నుకుఱుంగుడియాయ్!వెళ్ళఱైయాయ్! మదిళ్ శూళ్ళ్ *
శోలైమలై క్కరశే! కణ్ణపురత్తముదే! *
ఎన్న వలమ్ కళైవాయ్! ఆడుగ శెంగీరై *
ఏళ్ర్ఞలగుమ్ ఉడైయాయ్! ఆడుగ ఆడుగ వే -1.6.8

తిరుక్కుఱుంగుడి అనే క్షేత్రానికి అధిపతి అయిన స్వామీ! తిరువెళ్ళఱై అనే క్షేత్రంలో నివసించడంలో ఆసక్తి కలవాడా! ప్రాకారాలను చుట్టు కల తిరుమాలిరుమ్ శోలై అనే క్షేత్రానికి ప్రభూ! తిరుక్కణ్ణపురంలో ఉండే స్వామీ! చాలా భోగ్యమైనవాడా! నా కష్టాలను తొలగించే వాడా! గోపాలా! నిన్ను తమ ఒడిలో పెట్టుకుని ఇష్టంగా ఆనందించే దేవతలకు పరమానందం కలిగించగా, ఇతరుల నేత్రాలు వికసించగా, కవులు స్తోత్రం చేయగా, మా మీద దయ చూపి శెంగీరై అనే నాట్యాన్ని చేయి. ఏడు లోకాలను కలవాడా! నాట్యాన్నిచేయి.

2) శుట్రి నిన్రుమ్ ఆయర్ తళైగళ్ ఇడ *
చ్చురుళ్ పంగి నేత్తిరత్తాల్ అణిందు *
పట్రి నిన్రు ఆయర్ కడైత్తలైయే *
పాడవుమ్ ఆడక్కణ్డేస్ ** అన్ని ప్పిస్

మట్రొరువర్ క్కు ఎన్నై ప్పేశల్ ఒట్టేస్ *

మాలిరుమ్ శోలై ఎస్ మాయఱ్కల్లాల్ *

కొట్రవనుక్కు ఇవళామ్ ఎన్టెణ్ణి *

క్కొడుమిస్ గళ్ కొడీరాగిల్ కోళంబమే -3.4.5

గోపాల బాలకులు చుట్టూ చేరి నెమిలిపింఛం గొడుగును పట్టుకుంటున్నారు. శ్రీకృష్ణుడు కేశాలలో నెమలి పింఛాన్ని అలంకరించుకొని, గోపాల బాలుర సమూహంలో ముందు ఉండి, గాన విశేషాలను, నృత్య విశేషాలను చేస్తూ వస్తున్నాడు. ఇతడే తిరుమాలిరుం శోలై అనే పేరు గల క్షేత్రానికి అధిపతి. ఇతనిని తప్ప వేరొకనిని నేను భర్తగా స్వీకరించను. "ఈమె ఇతనికి పత్ని అగుగాక" అని మీరు సంకల్పించి, నన్ను ఇతని దగ్గరకు పంపించండి. లేకపోతే నా మనసు చాలా బాధపడుతుంది.

3) **అలమ్బా వెరుట్టా * కొన్దు తిరియుమ్ అరక్కరై ***

కులమ్ పా౻ పడుత్తు * కులవిళక్కాయ్ నిన్ట కోస్ మలై **

శిలమ్బార్ క్క వందు * దెయ్ వ మగళిర్ కళ్ ఆడుమ్ శీర్

శిలమ్బాఱు పాయుమ్ * తెస్ తిరుమాలిరుమ్ శోలైయే -4.2.1

ప్రాణులను భయపెడుతూ, హింసిస్తూ కాలం గడిపే రాక్షసులను సమూలంగా వధించి, రఘు కులానికి గొప్ప దీపంగా వెలిగే భగవంతుడు నివసించే స్థానమైన పర్వతం ఏది? అని అంటే, దేవతా స్త్రీలు అందరూఅందెలు గల్లు గల్లు మని ధ్వనిస్తూ ఉండగా, భూలోకానికి వచ్చి స్నానం చేసే గొప్ప వైభవాన్ని గల నూపుర గంగ వేగంగా ప్రవహించే తిరుమాలిరుమ్ శోలై అనే పర్వతమే.

4) వల్లాళస్ తోళుమ్ * వాళ్ అరక్కస్ ముడియుమ్ * తంగై

పొల్లాద మూక్కుమ్ * పోక్కువిత్తాస్ పొరుందుమ్ మలై **

ఎల్లా విడత్తిలుమ్ ఎంగుమ్ పరందు * పల్లాణ్డొలి *
శెల్లా నిఱ్కుమ్ శీర్ * త్తెస్ తిరుమాలిరుమ్ శోలైయే -4.2.2

గొప్ప పౌరుషాన్ని కలవాడు, చేతిలో ఖడ్గాన్ని కలవాడు అయిన రావణుని భుజాలను, శిరస్సులను ఖండించినవాడు, శూర్పణఖ ముక్కు చెవులను నరికినవాడు అయిన భగవంతుడు ఉండే చోటు ఏది? అని అంటే, మంగళాశాసన ఘోష అంతటా వ్యాపించే గొప్ప మహిమ కల తిరుమాలిరుమ్ శోలై అనే పర్వతమే.

5) తక్కార్ మిక్కార్గళై * చ్చలమ్ శెయ్యుమ్ శలవరై *
తెక్కా నెఱియే పోక్కువిక్కుమ్ * శెల్వస్ పొస్ మలై **
ఎక్కాలముమ్ శెన్ఱు * శేవిత్తిరుక్కుమ్ అడియరై *
అక్కానెఱియైమాట్రుమ్*తణ్ తిరుమాలిరుమ్ శోలైయే -4.2.3

కృప అనే గుణవిషయంలో భగవంతునితో సమానులు, ఆ భగవంతుని కంటే గొప్పవారు అయిన పరమ భాగవతుల హింసించే దుష్టులను నరకంలో పడదోసే భగవంతుడు నివసించే స్థలం ఏది? అని అంటే, ఎల్లప్పుడూ స్వామిదగ్గరకు వెళ్లి సేవించే పరమ భాగవతులను రక్షించేది, తాపాన్ని తీర్చగలిగినది అయిన తిరుమాలిరుం శోలై అనే పర్వతమే.

6) ఆనాయర్ కూడి * అమైత్త విళ్ళై * అమరర్ తమ్
కోనార్ క్కొళ్ళియ * కోవర్ త్తనత్తు చ్చెయ్ దాస్ మలై **
వానాట్టిల్ నిన్ఱు * మామలర్ క్కఞ్చ త్తొత్తిళ్ళి *
తేనాఱు పాయుమ్ * తెస్ తిరుమాలిరుమ్ శోలైయే -4.2.4

గొల్లలు అందరూ చేరి ఇంద్రుని కోసం నిర్ణయించిన పూజను అతనికి చేయకుండా అడ్డగించి, గోవర్ధన పర్వతానికి అది చెందేటట్లు చేసిన శ్రీకృష్ణుడు నివసించే చోటు ఏది? అంటే, స్వర్గలోకంలోని

కల్పవృక్షాల పూల గుత్తుల నుండి స్రవించే తేనే ఏఱులుగా ప్రవహించే తిరుమాలిరుం శోలై అనే పర్వతమే.

7) ఒరు వారణమ్ పణి కొణ్డవస్ * పొయ్ కైయిల్ * కంజస్ తస్
ఒరు వారణమ్ ఉయిర్ ఉణ్డవస్ * శెన్ఱుఱైయుమ్ మలై **
కరు వారణమ్ * తస్ పిడి తుఱందోడ * కడల్ వణ్ణస్
తిరువాణై కూఱ త్తిరియుమ్ * తణ్ తిరుమాలిరుమ్ శోలైయే -4.2.5

ప్రణయ రోషం కారణంగా తనను విడచిపెట్టి దూరంగా పరిగెత్తుకుని పోవాలని ప్రయత్నం చేసే ఆడ ఏనుగును వేరు ఏ ఉపాయం చేత అడ్డగింత లేని మగ యేనుగు చివరకు (తిరుమాలిరుం శోలై అనే పర్వతంలో ఉండే) సుందర బాహు స్వామి మీద ఒట్టు పెట్టగా, దానికి కట్టుబడి అక్కడే నిలిచే పర్వతం ఏది? అంటే, ఒక సరస్సు తీరంలో గజేంద్రుడు అనే ఒక గొప్ప ఏనుగు చేసిన కెంకర్యాన్ని స్వీకరించినవాడు, కంసుని కువలయా పీడం అనే ఏనుగును వధించినవాడు అయిన శ్రీకృష్ణుడు నివసించే తిరుమాలిరుం శోలై అనే పర్వతమే.

8)ఏవిట్రు చ్చెయ్ వాస్ * ఏన్ఱెదిర్ న్దు వంద మల్లరై *
శావ త్తగర్ త్త *శాందణి తోళ్ శదురస్ మలై **
ఆవత్తనమ్ ఎన్ఱు * అమరర్ కళుమ్ నన్మునివరుమ్ *
శేవిత్తిరుక్కుమ్ * తెస్ తిరుమాలిరుమ్ శోలైయే -4.2.6

"ఇది ఆపత్కాలంలో సహాయకరంగా ఉండే చోటు" అని తలచి, దేవతలు, మహర్షులు సేవించే పర్వతం ఏది? అని అంటే, కంసుడు ఆజ్ఞాపించిన పనులను పూర్తి చేయడం కోసం తనను ఎదిరించిన చాణూరుడు, ముష్టికుడు అనే ఇద్దరు మల్లయుద్ధ వీరులను సంహరించినవాడు, కుబ్జ ఇచ్చిన చందనాన్ని అలంకరించుకున్న

బాహువులను కలవాడు, సమర్థుడు అయిన భగవంతుడు నివసించే తిరుమాలిరుం శోలై పర్వతమే.

9)మన్నర్ మగ * మైత్తునన్మార్ క్కు ఒరు తేరిస్ మేల్
మున్నంగు నిన్టు మోణ్ణ ఎళ్ళ విత్తవస్ మలై **
కొన్నవిల్ కూర్వేల్ కోస్ * నెడుమాఱస్ తెస్ కూడఱ్కోస్ *
తెన్నస్ కొణ్డాడుమ్* తెస్ తిరుమాలిరుమ్ శోలైయే -4.2.7

ప్రాణులను హింసించడమే పనిగా కల, వాడి అయిన కుంతం అనే ఆయుధాన్ని ధరించినవాడు, రాజనీతి నిపుణుడు, మాఱన్ అనే పేరు పొందినవాడు దక్షిణ మధురకు ప్రభువు, పాండ్య దేశానికి అధిపతి అయిన మలయధ్వజునిచే కీర్తింపబడిన పర్వతం ఏది? అని అంటే, కౌరవులు అందరూ భయపడేటట్లు పాండవులకు రథంలో సహాయంగా నిలిచినవాడు, వారుణాస్త్రాన్ని ఉపయోగించి పాతాళం నుండి నీటిని తెచ్చి అర్జునుని రథాశ్వాలకు దాహాన్ని తీర్చిన శ్రీకృష్ణుడు నివసించే తిరుమాలిరుం శోలై అనే పర్వతమే.

10)కుఱుకాద మన్నరై కూడు కలక్కి * వెంగానిడై *
శిఱుకాల్ నెఱియే పోక్కువిక్కుమ్ * శెల్వస్ పొస్ మలై **
అఱుకాల్ వరి వణ్డుగళ్ * ఆయిర నామమ్ సొల్లి *
శిఱుకాలైప్పాడుమ్ * తెస్ తిరుమాలిరుమ్ శోలైయే -4.2.8

ఆఱు పాదాలను కల తుమ్మెదలు ఉదయ కాలంలోనే లేచి భగవంతుని సహస్రనామాలను పాడే పర్వతం ఏది? అని అంటే, తన దగ్గరకు రాని ప్రభువుల నివాసాలను నశింపజేసి, వారు మహారణ్యంలో తిరిగేటట్లు చేసే భగవంతుడు నివసించే తిరుమాలిరుం శోలై అనే పర్వతమే.

**11)శింద ప్పుడైత్తు చ్చెంగురుది కొణ్డు * పూదంగళ్ *
అందిప్పలి కొడుత్తు * ఆవత్తనమ్ శెయ్ అప్పస్ మలై **
ఇందిర కోపంగళ్ * ఎంబెరుమాస్ కని వాయ్ ఒప్పాస్ *
శిందుమ్ పుఅవిల్ * తెస్ తిరుమాలిరుమ్ శోలైయే** -4.2.9

సర్వ స్వామి అయిన భగవంతుని ఆధరానికి సాటి వచ్చే ఎర్రని ఇంద్రకోపకీటకాలు అంతటా సంచరించే ప్రదేశాలను కల పర్వతం ఏది? అని అంటే, వైష్ణవ భూతాలు, దేహ పోషణనే ప్రధానంగా కలిగి ఉండే నాస్తికులను చూస్తే, వారి అవయవాలను అన్నిటిని చెదరగొట్టి, వారిని వధించడం వల్ల వెలువబడిన ఎర్రని రక్తాన్ని ఈ పర్వతంలో ఉండే సుందర బాహు స్వామికి నివేదనం చేసి, ఆపద్ధర్మంగా సేవించే స్థలమైన తిరుమాలిరుం శోలై అనే పర్వతమే.

వైష్ణవ నామ రూపాలను కల భగవద్భాగవత భక్తులై ఉండే భూతాలు ఈ పర్వతంలో కొన్ని ఉన్నాయి. అవి ఇక్కడికి ఆస్తికులు ఎవరైనా వస్తే, వారి ఎదుటకు రాకుండా, పరోక్షంగా అంజలి చేసి తప్పుకుంటాయి, కేవలం దేహ పోషణ చేసుకునే నాస్తికులను చూస్తే వారిని వధించి, వారి శరీరాల నుండి కారే రక్తాన్ని తాగడానికి పూర్వం, ఈ దివ్య దేశంలో ఉండే సుందర బాహు స్వామికి సమర్పించి, తరువాత ఆ రక్తాన్ని తాము తాగి, ఈ పర్వతమే ఆపత్కాలంలో నివసించే స్థలం అని భావించి, ఇక్కడే నివసిస్తాయి.

**12)ఎట్టు త్తిశైయుమ్ * ఎణ్ణిఅంద పెరుమ్ దేవిమార్ *
విట్టు విళంగ * వీట్రిరుంద విమలస్ మలై **
పట్టిప్పిడిగళ్ * పగడుఅంజి చ్చెన్ఱు మాలై వాయ్ *
తెట్టి త్తిళైక్కుమ్ * తెస్ తిరుమాలిరుమ్ శోలైయే -4.2.10**

యథేష్టంగా సంచరించే ఆడ ఏనుగులు రాత్రి కాలంలో మగ ఏనుగులతో కలసి దానివల్ల సంతోషించే పర్వతం ఏది? అని అంటే, లెక్కకు మించిన దేవేరులు అనేకమంది ఎనిమిది దిక్కులలో ప్రకాశించగా, వారి మధ్యన ఉండే శ్రీకృష్ణుడు నివసించే తిరు మాలిరుమ్ శోలై అనే పర్వతమే.

13) ** మరుదప్పొళ్గిల్ అణి * మాలిరుమ్ శోలై మలై తన్నై *
కరుది ఉరైగిన్ట * కార్ క్కడల్ వణ్ణస్ అమ్మాస్ తన్నై **
విరదమ్ కొణ్డేత్తుమ్ * విల్లిపుత్తూర్ విట్టుశిత్తస్ శొల్ *
కరుది ఉరైప్పవర్ * కణ్ణస్ కళ్గలిణై కాణ్బర్గళే -4.2.11

మద్ది చెట్ల తోటలను అలంకారంగా కలిగిన తిరుమాలిరుం శోలై అనే పర్వతాన్ని కోరి అక్కడే నివసించి ఉండే సుందరబాహు స్వామికి మంగళాశాసనం చేయడమే వ్రతంగా కలిగిన పెరియాళ్వార్ అనుగ్రహించిన ఈ పాశురాలను అనుసంధించేవారు శ్రీకృష్ణుని పాదారవిందాలను చేరగలరు.

14) ** ఉరుప్పిణి నంగై తన్నై మీట్పాస్ * తుడర్ న్దోడిచ్చెన్ట ***
ఉరుప్పనై ఓట్టిక్కొణ్డిట్టు * ఉయ్తెత్తిట్ట ఉయ్ప్పస్ మలై **
పొరుప్పిడైక్కొన్ట నిన్టు * ముటి ఆళ్గియుమ్ కాశుమ్ కొణ్డు *
విరుప్పొడుపొస్ వళ్గజ్గమ్ *వియస్ మాలిరుమ్ శోలైయదే -4.3.1

రుక్మిణీదేవిని తన దగ్గర నుండి తీసుకుని పోవడం కోసం తనను వెంబడించి వచ్చే రుక్మిని పట్టుకొని తన రథంలో కట్టి, అతనిని అవమానించిన కృష్ణుడు నెలకొని ఉండే పర్వతం ఏది? అని అంటే, తెగిన బంగారు ఉంగరాల వంటి ఎర్రని పూల వరుసలను, బంగారు దీనారాల

వంటి పూల రేకులను ఆదరంగా ఇతరులకు దానం చేసేవారి వలె ఉండే రేల చెట్లు ప్రకాశించే తిరుమాలిరుం శోలై అనే పర్వతమే.

రేల చెట్లు ఈ పర్వతంలో చాలా ఉన్నాయి. ఈ చెట్లు పూలు, మొగ్గలు మొదలైనవి బంగారు రంగులో ఉంటాయి. ఇవి ఎల్లప్పుడూ పూలను పూస్తాయి. అందువల్ల పూలను, మొగ్గలను కల వీటిని చూస్తే, ఇవి బంగారు ఉంగరాలు మొదలైన వానిని సదా దానం చేస్తున్నట్లు తోస్తాయి.

15)కంజనుమ్ కాళియనుమ్ * కళిఱుమ్ మరుదుమ్
వంజనైయిల్ మడియ * వళర్ న్ద మణివణ్ణన్ మలై **
నంజుమిழ్ నాగమ్ ఎழ్ర్ణ్దనవి * నళిర్ మామదియై *
శెంజుడర్ నావళైక్కుమ్ * తిరుమాలిరుమ్ శోలైయదే -4.3.2

కంసుడు, కాళియుడు, కువలయాపీడం అనే మదపుటేనుగు, రెండు మద్ది చెట్ల రూపంలోని అసురులు, అరిష్టాసురుడు అనే వృషభం అనే ఇవి తమ తమ వంచనభావాలతో తామే నశించేటట్టుగా రేపల్లెలో పెరిగిన శ్రీకృష్ణుడు వేంచేసి ఉండే పర్వతం ఏది? అని అంటే, విషాన్ని కక్కే కొండచిలువలు శిఖరం పైన సంచరించే పూర్ణచంద్రుని తమకు ఆహారంగా గ్రహించాలని భావించి, తమ నాలుకలతో ఆ చంద్రుని స్పృశించే చోటు అయిన తిరుమాలిరుం శోలై అనే పర్వతమే. దీనివల్ల ఈ పర్వతం చంద్రమండలం పర్యంతంగా ఎత్తుగా ఉన్నదని తెలుస్తున్నది.

16) మన్ను నరగన్ తన్నై * చ్చూழ్ పోగి వళైత్తిట్టిందు *
కన్ని మగళిర్ తమ్మై * కవర్ న్ద కడల్వణ్ణన్ మలై **
పున్నై శెరుందియొడు * పునవేంగైయుమ్ కోంగుమ్ నిన్ఱు *
పొన్నరి మాలైగళ్ శూழ్ * పొழిల్ మాలిరుమ్ శోలైయదే -4.3.3

బలిష్ఠుడు అయిన నరకాసురుడు నశించే ఉపాయాన్ని గమనించి చూచి, వాడు నశించేటట్లు ఆక్రమించి చక్రాయుధంతో చంపి, అతడు పూర్వంచెరలో పెట్టిన పదివేల మంది కన్యలను స్వీకరించి, వేంచేసి ఉండే పర్వతం ఏది? అని అంటే, పొన్నలు సుర పొన్నలు మొదలైన చెట్లు బంగారు రంగులోని పూలతో నిండినవై, ఈ పర్వతానికి బంగారు పూల మాలికలను సమర్పించినట్లు ప్రకాశించే తిరుమాలిరుం శోలై అనే పర్వతమే.

**17) మావలి తన్నుడైయ * మగస్ వాణస్ మగళ్ ఇరుంద *
కావలై క్కట్టழిత్త * తనిక్కాళై కరుదుమ్ మలై **
కోవలర్ గోవిందనై * క్కుఅమాదర్గళ్ పణ్ కుఱింజి *
పావొలి పాడి నడమ్ పయిల్ * మాలిరుమ్ శోలైయదే -4.3.4**

మహా బలి చక్రవర్తి కుమారుడైన బాణాసురుని పుత్రిక ఉషాదేవి బంధింపబడిన చెరసాలను భగ్నం చేసిన పురుష పుంగవుడైన వాసుదేవుడు ఆశపడి నివసించే పర్వతం ఏది? అని అంటే, గోపాలురలో గోవింద పట్టాభిషేకం పొందిన శ్రీకృష్ణుని విషయంగా తీయగా పాటలను పాడుతూ, ఆ పాటలకు తగినట్లు ఆడే బోయ కన్యలు నివసించే తిరుమాలిరుం శోలై అనే పర్వతమే.

**18) ** పల పల నాழమ్ శొల్లి * ప్పழిత్త శిశుపాలస్ తన్నై *
అలవలైమై తవిర్ త్త * అழగస్ అలంకారస్ మలై **
కుల మలై కోల మలై * కుళిర్ మామలై కొట్రమలై *
నిలమలై నీండ్డమలై * తిరుమాలిరుమ్ శోలైయదే -4.3.5**

తన విషయంగా అనేక దోషాలను పలుకుతూ దూషించిన శిశుపాలుని వదరుపోతుతనాన్ని తొలగించిన గొప్ప అలంకారంవంటి సుందర బాహు స్వామి ఉండే పర్వతం ఏది? అని అంటే, భక్త కులానికి

శిరోభూషణంగా, సౌందర్యనిధిగా, చాలా చల్లనిదిగా, విజయాన్ని సహజంగా కలిగినదిగా, ఫలవృక్షాలు మొలవడానికి తగిన చోటును కలిగినదిగా, ఉన్నత శిఖరాలను కలిగినదిగా ప్రకాశించే తిరుమాలిరుం శోలై అనే పర్వతమే.

**19)పాణ్డవర్ తమ్ముడైయ * పాంజాలి మఱుక్కమ్ ఎల్లామ్ *
ఆణ్డంగు నూట్రువర్ తమ్ * పెణ్డిర్ మేల్ వైత్త అప్పస్ మలై **
పాణ్డగు వణ్డినంగళ్ * పణ్గళ్ పాడి మదు ప్పరుగ *
తోణ్డల్ ఉడైయ మలై * తొల్లై మాలిరుమ్ శోలైయదే** -4.3.6

పంచపాండవుల పత్ని అయిన ద్రౌపదీదేవి పొందిన సంతాపాన్ని అంతటిని తన హృదయంలో పెట్టుకొని, ఆ సంతాపం దుర్యోధనుడు మొదలైనవారి భార్యలు పొందేటట్లు చేసిన స్వామి అయిన శ్రీకృష్ణుడు నివసించే పర్వతం ఏది? అని అంటే, గానానికి తగిన జన్మను కల తుమ్మెదలు రాగాలు పాడుతూ, తేనెను ఆస్వాదిస్తూ ఉండే తోటలతో ప్రకాశించేది, అగాధమైన చెరువులను కలిగినది అయిన తిరుమాలిరుం శోలై అనే పర్వతమే.

**20)కనంగழియాళ్ పొరుట్టా*క్కణైపారిత్తు*అరక్కర్ తంగళ్
ఇనంగழ ఏట్రువిత్త * ఎழిల్ తోళ్ ఎమ్మిరామన్ మలై **
కనంగొழి తెళ్ళరువి * వందు శూழ్ న్దకల్ ఞాలమ్ ఎల్లామ్ *
ఇనంగழ ఆడుమ్ మలై * ఎழిల్ మాలిరుమ్ శోలైయదే** -4.3.7

బంగారు కుండలాలను కల సీతాదేవిని రక్షించడం కోసం బాణాలను ప్రయోగించి, రాక్షసులను నశింప చేసిన, సుందరబాహువు అయిన మా స్వామి శ్రీరాముడు ఉండే పర్వతం ఏది? అంటే, బంగారం మొదలైన విలువైన వస్తువులతో ప్రవహించే సెలయేళ్ళను, విశాలమైన

ఈ భూమిలో ఉండే వారంతా గుంపులు గుంపులుగా వచ్చి స్నానం చేసే నూపుర గంగ అని నదిని కలిగిన తిరుమాలిరుం శోలై అనే పర్వతమే.

21)ఎరి శిదఱుమ్ శరత్తాల్ * ఇలంగైయనై * త్తన్నుడైయ
వరి శిలై వాయిల్ పెయ్ దు *వాయ్ క్కోట్టమ్ తవిర్ త్తుకంద**
అరైయస్ అమరుమ్ మలై * అమరరొడు కోనుమ్ శెన్ఱు *
తిరిశుడర్ శూ(ఴ్)ఱుమ్ మలై*తిరుమాలిరుమ్ శోలైయదే -4.3.8

నిప్పులు కక్కే బాణాలతో లంకకు అధిపతి అయిన రావణుడు తన ధనుస్సుకు వశం చేసి, "ద్విధా భజ్యేయ మప్యేవం న నమేయం హి కస్యచిత్" (నన్ను రెండుగా చీల్చినా నేను ఎవరికీ నమస్కరించను) అని పలికిన అతని మాటలలోని అనీతిని నశింపజేసిన శ్రీరాముడు నివసించే పర్వతం ఏది? అని అంటే, దేవతలతోపాటు ఇంద్రుడు, సూర్యచంద్రులు ప్రదక్షిణం చేసే తిరుమాలిరుం శోలై పర్వతమే.

22)కోట్టు మణ్ కొణ్డిడందు * కుడంగైయిల్ మణ్ కొణ్డళందు *
మీట్టుమ్ అదు ఉణ్డుమిఴ్ న్దు * విళైయాడు విమలస్ మలై **
ఈట్టియ పల్పొరుళ్ కళ్ * ఎమ్బిరానుక్కు అడియిఱై ఎన్ఱు *
ఓట్టరుమ్ తణ్ శిలంబాఱుడై * మాలిరుమ్ శోలైయదే -4.3.9

హిరణ్యాక్షుడు అపహరించిన భూమిని వరాహ రూపంలో అవతరించి, అండభిత్తినుండి తన దంతంతో గుచ్చి పైకెత్తి, మహాబలి తాను స్వాధీనం చేసుకున్న భూమిని వామనమూర్తి గా అవతరించి, అతని దగ్గర యాచించి పొంది, దానిని తన మూడు పాదాలతో కొలిచి ఆక్రమించి, మళ్లీ, అవాంతర ప్రళయ సమయంలో ఆ భూమిని తన కడుపులో పెట్టుకుని కాపాడి, ఆ ఆపద తీరి పోగానే బయటపెట్టి– ఈ విధంగా క్రీడించే నిర్మల స్వరూపి భగవంతుడు ఉండే పర్వతం ఏది? అని

అంటే, విలువ కట్టడానికి వీలు లేని రత్నాలు మొదలైన వస్తువులను భగవంతునకు కానుకగా సమర్పిస్తూ ప్రవహిస్తున్న నూపురగంగను కల తిరుమాలిరుం శోలై అనే పర్వతమే.

23) ఆయిరమ్ తోళ్ పరప్పి * ముడి ఆయిరమ్ మిన్నిలగ ***
ఆయిరమ్ పైన్దలైయ * అనంతశయనస్ ఆళుమ్ మలై **
ఆయిరమ్ ఆఱుగళుమ్ * శునైగళ్ పల ఆయిరముమ్*
ఆయిరమ్ పూమ్ పొళిలుమ్ ఉడై * మాలిరుమ్ శోలైయదే -4.3.10

అనేక భుజాలను వ్యాపింప జేసి, అనేక శిరస్సులు గొప్పగా ప్రకాశించగా, వేయి తలలను కల ఆదిశేషునిపై పరుండి ఉండే భగవంతుడు నివసించే పర్వతంఏది? అని అంటే, ఎన్నో నదులు, ఎన్నో తటాకాలు కల, అనేక ఉద్యానవనాలు తల తిరుమాలిరుం శోలై అనే పర్వతమే.

24) మాలిరుమ్ శోలై ఎన్నుమ్ * మలైయై ఉడైయమలైయై***
నాలిరు మూర్ తి తన్నై * నాల్ వేదక్కడల్ అముదై **
మేలిరుమ్ కఱ్పగత్తై * వేదాంత విళ్ళొరుళిస్ *
మేలిరుంద విళక్కై * విట్టుశిత్తస్ విరిత్తనవే -4.3.11

తిరుమాలిరుం శోలై అనే పేరును కల పర్వతాన్ని తనకు నివాస స్థానంగా కలవాడు, పర్వతంతో సమానమైనవాడు, వాసుదేవ, సంకర్షణ, ప్రద్యుమ్న, అనిరుద్ధులనే నాలుగు మూర్తులను కలవాడు, ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం అధర్వణ వేదం అనే నాలుగు వేదాల సారం అయిన అమృతం వంటివాడు, కల్పవృక్షం వంటివాడు, వేదాంతాలలో చెప్పబడిన గొప్ప అర్థం కంటే ఉత్కృష్టమైన అర్థమై ఉండేవాడు, స్వయం

ప్రకాశకుడు అయిన భగవంతుని గూర్చి పెరియాళ్వారులు ఈ పది పాశురాలను పలికారు.

**25)తుక్క శుళ్ళలైయై శూళ్ందుకిడంద * వలైయై అఱుప్పతిత్తు*
పుక్కినిల్ పుక్కున్నై క్కణ్ణు కొణ్డేస్ * ఇనిప్పోగ విడువదుణ్డే? *
మక్కళ్ అఱువరై క్కల్లిడై మోద * ఇళ్ందవళ్ తస్ వయిట్రిల్ *
శిక్కన వందుపిఱందునిన్ఱాయ్! * తిరుమాలిరుమ్ శోలై ఎందాయ్! -5.3.1**

పూర్వం తనకు కలిగిన పుత్రులను ఆరుగురిని బండ రాతిపై కొట్టి వధించి కంసుడు చంపగా, ఆ విధంగా చనిపోయిన పుత్రులనుగూర్చి దుఃఖించే దేవకీ దేవి గర్భంలో అవతరించినవాడా! వనాద్రినాథా! దుఃఖాలకు చోటైన ఈ ప్రాకృత శరీరాన్ని తొలగించుకోవాలని తలచి ప్రయత్నం చేసి, చాలా చోట్లకు తిరిగి, చివరికి నిన్ను దర్శించాను. ఇక వేఱు ఏ చోటుకు నన్ను పంపడం నీకు తగదు. నిన్ను నేను ఇక విడువలేను.

**26)వళైత్తు వైత్తేస్ ఇనిప్పోగల్ ఒట్టేస్ * ఉందస్ ఇందిర ఞాలంగళాల్ *
ఒళిత్తిడిల్ నిస్ తిరువాణై కణ్డాయ్ * నీ ఒరువర్ క్కుమ్ మెయ్యస్ అల్లై **
అళిత్తెంగుమ్ నాడుమ్ నగరముమ్ * తమ్ముడైత్ తీవినై తీర్ క్కలుట్రు *
తెళిత్తు వలమ్ శెయ్యుమ్ తీర్ త్తముడై * తిరుమాలిరుమ్ శోలై ఎందాయ్!
-5.3.2**

పండితులని, పామరులని ఏ తేడా లేకుండా దేశంలో ఉండే అందరూ తమ తమ పాపాలను తొలగించుకొని తరించదగిన అనేక పుణ్య తీర్థాలను కల తిరుమాలిరుం శోలై అనే క్షేత్రంలో ఉండే స్వామీ! ఇక నేను వేరు ఏ చోటుకు పోకుండా నిన్నే దృఢంగా కనిపెట్టాను. ఇక నీవు ఎక్కడకూ వెళ్ళడానికి నేను సమ్మతించను. నీ మాయా చేష్టలతో నిన్ను

నీవు దాచుకోవాలని చూస్తే, నీ దివ్యమహిషి అయిన లక్ష్మిపై ఒట్టు. నీవు అన్ని చోట్ల మాయావిగానే ఉంటావు.

27) ఉనక్కుప్పణిశెయ్ దిరుక్కుమ్ తవమ్ ఉడైయేస్ *
ఇనిప్పోయ్ ఒరువస్
తనక్కుప్పణిందు*కడైత్తలైనిల్క్కై *
నిస్ శాయై అళివుకణ్డాయ్ **
పునత్తినై క్కిళ్ళి ప్పుదు అవి కాట్టి *
ఉస్ పొన్నడివాళ్ క ఎన్ట్రు*
ఇన క్కుఅవర్ పుదియదుణ్ణుమ్ *
ఎళిల్ తిరుమాలిరుమ్ శోలై ఎందాయ్! -5.3.3

తాము భుజించే ధాన్యాన్ని క్షేత్రం నుండి సేకరించి, దానిని భగవంతుని కోసం నూతన హవిస్సుగా అర్పించి, దానికి ఏ విధమైన ప్రతి ప్రయోజనాన్ని కోరకుండా ఈ పాదారవిందాలకు మంగళాశాసనం చేసి, తరువాత తాము భుజించే బోయలు నివసించే తిరుమాలిరుం శోలై క్షేత్రంలోని స్వామీ! నీకు కైంకర్యాన్ని చేయడం అనే అనుగ్రహాన్ని పొందిన నేను ఇక ఒక క్షుద్రమానవుని ఆశ్రయించి, వాని గడప దగ్గర కాపలా కాయడం నీ గొప్పతనానికి కొరత సుమా!

28)కాదమ్ పలవుమ్ తిరిందుళన్ట్రెయ్ *
అంగోర్ నిళల్ ఇల్లై నీరుమిల్లై * ఉస్
పాద నిళల్ అల్లాల్ మట్రోర్ ఉయిర్ ప్పిడమ్ *
నాస్ ఎంగుమ్ కాణ్గిన్ట్రిలేస్ **
తూదు శెన్ట్రాయ్! కురు పాణ్డవర్ క్కాయ్ *
అంగోర్ పొయ్ చ్చుట్రమ్ పేశి చ్చెన్ర్రు *

పేదంశెయ్ దెంగుమ్ పిణమ్ పడుత్తాయ్! *

తిరుమాలిరుమ్ శోలై ఎందాయ్! -5.3.4

కౌరవ వంశంలో జన్మించిన పాండవుల కోసం కృత్రిమమైన బంధుత్వాన్ని వారితో ఆరోపించుకొని, వారికి దూతగా వెళ్లి, ఆ కౌరవులకు పాండవులకు మధ్య యుద్ధం జరిగేటట్లు చేసి, ఆ యుద్ధంలో దుర్యోధనుడు మొదలైన అందరిని నశింపజేసినవాడా! వనాద్రినాథా! భూమిలో అంతటాఎక్కడ తిరిగినా నాకు ఎక్కడా తగిన నీడ లభించలేదు. నా తాపాన్ని తీర్చే నీరు కనబడలేదు. గమనించి చూస్తే, నీ పాద చ్ఛాయ తప్ప నాకు ఓదార్పు కలిగించే చోటు ఇంకొకటి ఏదీ లేదు.

29)కాలుమ్ ఎழா కణ్ణనీరుమ్ నిల్లా *

ఉడల్ శోర్ న్దు నడుంగి * కురల్

మేలుమ్ ఎழా మయిర్ క్కూచ్చుమ్ అఱా *

ఎన తోళ్ కళుమ్ వీழ్ వొழియా

మాల్ ఉగళా నిఱ్కుమ్ ఎస్ మనమే! *

ఉన్నై వాழ్ త్తలైప్పెయ్ దిట్టేన్ *

శేల్ ఉగళా నిఱ్కుమ్ నీళ్ శునై శూழ్ *

తిరుమాలిరుమ్ శోలై ఎందాయ్! -5.3.5

చేపలు సంచరించే అనేక సరస్సులతో నిండిన తిరుమాలిరుం శోలై అనే దివ్యదేశాన్ని అలంకరించేవాడా! నేత ధరించాలని తలచి, నీ సమీపానికి వచ్చాను. ఎల్లప్పుడు కన్నీరు నిండి ఉండేవాడను. నాశరీరం గడగడ వణకడం చేత నా గొంతునుండి శబ్దం రాకుండా ఉన్నది. నాకు కలిగే శరీర కంపం తొలగడం లేదు. భుజాలు స్తంభించినవి. నా హృదయం వ్యామోహాన్ని పొందింది.

30)ఎరుత్తుక్కొడి ఉడైయానుమ్ * పిరమనుమ్ ఇందిరనుమ్ * మట్రుమ్ ఒరుత్తరుమ్ ఇప్పిఱవి ఎన్నుమ్ నోయ్ క్కు * మరుందఱివారుమ్ ఇల్లై ** మరుత్తువనాయ్ నిన్ట మామణివణ్ణా! * మఱు పిఱవి తవిర త్తిరుత్తి * ఉన్ కోయిల్ కడై ప్పుగప్పెయ్ * తిరుమాలిరుమ్ శోలై ఎందాయ్!

-5.3.6

వనాద్రినాథా! రుద్రుడు కాని, చతుర్ముఖుడు కానీ, ఇంద్రుడు కానీ, లేక, మిగిలిన దేవతలు కానీ, ఎవరూ సంసారం అనే వ్యాధిని తీర్చే మందును తెలిసినవారు కారు. వైద్యుడు అనే పేరును కలవాడా! నాకు ఇంకొక జన్మ లేకుండా చేసి, నీ దివ్యాలయం ద్వారాన్ని కాపలా కాచేవానినిగా నన్ను అనుగ్రహించు.

31)అక్కరై ఎన్నుమ్ అనత్తక్కడలుళ్ అళ్ళ్ది *ఉన్ పేరరుళాల్ * ఇక్కరై ఏరి ఇళైత్తిరుందేనై * అంజేల్ ఎన్ట కై కవియాయ్ ** శక్కరముమ్ తడక్కైగళుమ్ * కణ్గళుమ్ పీదగ ఆడైయొడుమ్ * శెక్కర్ నిఱత్తు చ్చివప్పుడైయాయ్! * తిరుమాలిరుమ్ శోలై ఎందాయ్!

-5.3.7

చక్రాయుధాన్ని, విశాలమైన బాహువులను, అందమైన నేత్రాలను, పీతాంబరాన్ని, సంధ్యా సమయంలోని ఆకాశం వంటి వర్ణాన్ని కలిగి ప్రకాశించే వనాద్రినాథా! సంసారం అనే అనర్థాన్ని కలిగించే సముద్రంలో పడి, చిరకాలంగా మునిగి ఉండి, నీ అనుగ్రహం వల్ల తీరాన్ని చేరిన నాకు అభయ ప్రదానముద్రను అనుగ్రహించు.

**32)ఎత్తనై కాలముమ్ ఎత్తనై ఊళ్ళియుమ్ *ఇన్ఱొడు నాళై ఎన్ఱే * ఇత్తనై కాలముమ్ పోయ్ క్కిఱప్పట్టేన్ * ఇని ఉన్నై ప్పోకల్ ఒట్టేన్ **

**మైత్తునన్మార్ కళై వాழ్ విత్తు * మాట్రలర్ నూట్రువరై క్కెడుత్తాయ్! *
శిత్తమ్ నిస్ పాలదటిది అన్టే* తిరుమాలిరుమ్ శోలై ఎందాయ్! -5.3.8**

వనాద్రినాథా! గడుస్తున్న దినం, రాబోయే దినం అని ఈ విధంగా వ్యవహరింపబడే కాలం ఎన్ని కల్పాలో గడిచినది. ఆ కాలంలో అంతా సంసారం అనే యంత్రంలో చిక్కి నశించాను. ఆ యంత్రంనుండి బయటకు వచ్చి, జ్ఞానాన్ని పొందిన సమయంనుండి నన్ను నీవు వేరొక చోటికి పంపడాన్ని సమ్మతించను. పాండవులను రక్షించి, కౌరవులను నశింపజేసినవాడా! సుందరబాహు స్వామీ! నా హృదయం నీ విషయంలోనే ఆసక్తిని కలిగి ఉన్నది సుమా!

**33)అన్రు వయిట్రిల్ కిడందిరుందే * అడిమై శెయ్యల్ ఉట్రిరుప్పస్ *
ఇన్రు వందింగు ఉన్నైక్కండు కొణ్డేస్ *ఇనిప్పోగ విడువదుణ్డే? **
శెన్రంగు వాణనై ఆయిరమ్ తోళుమ్ * తిరుచ్చక్కరమ్ అదనాల్
తెన్ని * తిశై తిశై వీழ్ చ్చెట్రాయ్!*తిరుమాలిరుమ్ శోలై ఎందాయ్! -5.3.9**

శోణితపురానికి వెళ్ళి, బాణాసురుని వేయి బాహువులను చక్రాయుధంతో ఖండించిన స్వామీ! నేను నా తల్లి గర్భంలో ఉన్న నాటినుండి నీ సేవను కోరుతున్నాను. ఇప్పుడు ఇచటికి వచ్చి నిన్ను సేవించాను. ఇక నిన్ను ఎక్కడికీ పోనివ్వను.

34) శెన్రులగమ్ కుడైందాడుమ్ శునైత *తిరుమాలిరుమ్ శోలై తన్నుళ్
నిన్ర పిరాస్ * అడి మేల్ అడిమై త్తిఱమ్ * నేర్పడ విణ్ణప్పమ్ శెయ్ **
పొస్ తిగళ్వ మాడమ్ పొలిందు తోన్రుమ్ * పుదువైక్కోస్ విట్టుశిత్తస్ *
ఒన్రినోడు ఒంబదుమ్ పాడ వల్లార్ * ఉలగమళందాస్ తమరే -5.3.10**

లోకంలో ఉండే అందరూ స్నానం చేసి, తమ పాపాలను తీర్చుకునే అనేక పుణ్య తీర్థాలతో నిండిన తిరుమాలిరుం శోలై అనే

దేశంలో నెలకొని ఉండే సుందర బాహు స్వామి పాదారవిందాలలో కైంకర్యాన్ని కోరినవారు, బంగారుతో నిర్మించబడిన భవనాలతో నిండిన శ్రీ విల్లిపుత్తూరు అనే దివ్యదేశంలో నివసించేవారైన పెరియాళ్వార్ అనుగ్రహించిన ఈ పది పాశురాలను అనుసంధించేవారు భగవంతునకు శేషభూతులు కాగలరు.

నాచ్చియార్ తిరుమొళి:

35) తెళ్ళియార్ * పలర్ కై తొఴుమే దేవనార్ *
వళ్ళల్ * మాలిరుమ్ శోలై మణాళనార్ **
పళ్ళి కొళ్ళుమ్ ఇడత్తు * అడి కొట్టిడ *
కొళ్ళు మాగిల్ * నీ కూడిడు కూడలే! -4.1**

ప్రపన్నులు అనేకులు నమస్కరించే సర్వస్వామి, ఉదారుడు, తిరుమాలిరుం శోలై అనే దివ్యదేశానికి స్వామి తాను పరుండి ఉండే చోట నేను పాదసంవాహనం చేయడం అంగీకరిస్తే, ఓకూడిక చక్రమా! నీవు కూడు.

36) శిందుర శెమ్బొడిప్పోల్ * తిరుమాలిరుమ్ శోలై ఎంగుమ్ *
ఇందిర కోపంగళే * ఎழுన్దుమ్ పరందిట్టన వాల్ **
మందరమ్ నాట్టి అన్దు * మదుర క్కొழுమ్ శాఱు కొణ్డ *
సుందరత్తోళ్ ఉడైయాస్ * శుழலైయిల్ నిన్తుయ్ దుంగొలో? -9.1**

సిందూర చూర్ణం వలె తిరుమాలిరుం శోలై పర్వతంలో అంతటా ఎర్రని పట్టుపురుగులు పైకి లేచి అంతటా వ్యాపించాయి, ఆహా! అంత అందంగా ఉన్నది! మందర పర్వతాన్ని కవ్వంగా నిలిపి, పాలసముద్రాన్ని చిలికి,

మిక్కిలి మధురమైన అమృతాన్ని తీసిన సుందర బాహు స్వామి అనే వలనుండి నేను బయట పడి బ్రతుకగలనా!

37)పోర్ క్కళిఱుపొఱుమ్ *మాలిరుమ్ శోలై అమ్ పూమ్ పుఱవిల్*
తార్ క్కొడి ముల్లైగళుమ్ * తవళ నగై కాట్టుగిన్ఱ **
కార్ క్కొళ్ పడాక్కళ్ నిన్ఱు * కళఱి చ్చిరిక్క త్తరియేస్ *
ఆర్ క్కిడుగో? తోళీ * అవస్ తార్ శెయ్ ద పూశలైయే -9.2

పోరాడే స్వభావాన్ని కల ఏనుగులు విహరించే తిరుమాలిరుం శోలై క్షేత్రంలో అందంగా పూచిన చోట్లు, పూచిన తీగలలోని మొల్లలు చిరునవ్వును తలపిస్తున్నవి. తీగలలో ఉండే అడవి పూలు నన్ను చూచి వెక్కిరిస్తుండగా వ్యతి నేను సహించలేను. సుందర బాహు స్వామి బాహువులలోని మాలిక నాకు కలిగించే వ్యథను ఎవరితో నేను చెప్పుకుంటాను?

38)కరువిళై ఒణ్ మలర్ కాళ్! * కాయా మలర్ కాళ్! * తిరుమాల్
ఉరువొళి కాట్టుగిన్ఱీర్ * ఎనక్కు ఉయ్ వழిక్కు ఒన్ఱురైయీర్ **
తిరు విళైయాడు తిణ్ తోళ్ * తిరుమాలిరుమ్ శోలై నంబి *
వరి వళైయిల్ పుగుందు * వంది పట్రుమ్ వழిక్కుళదే -9.3

నల్లని వర్ణాన్ని కల అందమైన పుష్పాలలారా! ఆగిసెపూలలారా! మీరు నాకు మాధవుని వర్ణాన్ని స్మరింపజేస్తున్నారు. నేను బతికే ఒక విధానాన్ని చెప్పండి. లక్ష్మి విహరించే బలమైన భుజాలను కలవాడు, తిరుమాలిరుం శోలై అనే క్షేత్రంలో ఉండే గుణ పూర్ణుడు అయినా స్వామి బి నా ఇంటిలో దూరి, నా గాజులను దొంగిలించడం న్యాయమేనా? చెప్పండి!

39) పైమ్ పొళిల్ వాళ్ కుయిల్ గాళ్!మయిల్ గాళ్! *ఒణ్కురివిళైగాళ్!*
వంబ క్కళంకనిగాళ్! * వణ్ణ ప్పూవై నఱుమలర్ గాళ్! **
ఐంపెరుమ్ పాతగర్ గాళ్! * అణి మాలిరుమ్ శోలై నిన్ట *
ఎమ్బెరుమానుడైయ నిఱమ్ * ఉంగళుక్కెస్ శెయ్ వదే? -9.4

విశాలమైన తోటలలో ఆనందంగా విహరించే కోకిలలారా! నెమళ్ళలారా! అందమైన కాటుక రంగులోని పూలలారా! అరుదయిన, నల్లని ఫలాలలారా! అందమైన రంగును, పరిమళాన్నికల ఆగిసె పూలలారా! మీరు ఐదుగురు పంచ మహాపాతకులు. స్వామి వర్ణాన్ని నాకు గుర్తు చేస్తున్నారు. అందమైన తిరుమాలిరుం శోలై క్షేత్రంలో ఉండే స్వామి తిరుమేనివర్ణం మీకు ఏమి ప్రయోజనం ఇస్తున్నది? చెప్పండి.

40)తుంగ మలర్ ప్పొళిల్ శూళ్ * తిరుమాలిరుమ్ శోలై నిన్ట *
శెంగణ్ కరుముగిలిస్ * తిరువురు ప్పోల్ ** మలర్ మేల్
తొంగియ వణ్డినంగాళ్! * తొగు పూమ్ శునైగాళ్! * శునైయిల్
తంగు శెమ్ తామరైగాళ్! * ఎనక్కోర్ శరణ్ శాట్రుమినే -9.5

ఎత్తయిన ఉన్నతమైన పూల తోటలను చుట్టూ కల తిరుమాలిరుం శోలై క్షేత్రంలో ఉండే, ఎర్రని కన్నులు కల, నల్లని మేఘంవంటి వర్ణాన్ని కల స్వామియొక్క శరీరంవంటి శరీరంతో పూలపై నిలచి ఉండే తుమ్మెదలారా! నిండుగా ఉండే సరస్సులారా! సెలయేళ్లలో ఉండే ఎర్రని తామరపూలలారా! నేను బతికి బయట పడే ఒక ఉపాయాన్ని చెప్పండి.

41) నాఱు నఱుమ్ పొళిల్ * మాలిరుమ్ శోలై నంబిక్కు * నాస్**
నూఱు తడావిల్ వెణ్ణెయ్ * వాయ్ నేర్ న్దు పరావి వైత్తేస్ **

**నూఱు తడా నిఱైంద * అక్కార అడిశిల్ శొన్నేస్ *
ఏఱు తిరు ఉడైయాస్ * ఇన్నువందివై కొళ్ళుంగొలో? -9.6**

మిక్కిలిగా పరిమళించే తోటలను కలిగిన తిరుమాలిరుం శోలై క్షేత్రంలో ఉండే సుందర బాహు స్వామికి నేను నిండుగా నూరు గంగాళాల వెన్నను సమర్పిస్తాననిను మాట ఇచ్చాను. నూరు పాత్రలతో నిండిన చక్కెర పొంగలిని సమర్పిస్తానని అన్నాను. వృద్ధి చెందే లక్ష్మిని కల ఆ స్వామి ఇప్పుడు వచ్చి వీటిని స్వీకరిస్తాడా?

**42)ఇన్నువందుఇత్తనైయుమ్* అముదుశెయ్ దిడప్పెఱిల్* నాస్
ఒన్నునూఱాయిరమాక్కొడుత్తు * పిన్నుమ్ ఆళుమ్ శెయ్ వస్ **
తెన్టల్ మణమ్ కమ(గ్ర)మ్ * తిరుమాలిరుమ్ శోలై తన్నుళ్
నిన్ట పిరాస్ * అడియేస్ మనత్తే వందు నేర్ పడిలే -9.7**

దక్షిణ దిక్కు నుండి వీచే, పరిమళంతో నిండిన సుగంధ వాయువులు కలిగిన తిరుమాలిరుం శోలై దివ్య దేశంలో ఉండే ఉప కారకుడైన స్వామి దాసురాలి మనసులో వేంచేసి ఉంటే, ఇప్పుడు ఇంత మాత్రం నేను సమర్పించిన ప్రసాదాలను ఆరగిస్తే, నేను వీటికి నూరు రెట్లుగా సమర్పించి, ఇంకా ఇంకా సేవలను చేస్తాను.

**43)కాలై ఎ(గ్ర)న్దిరుందు * కరియ కురువి క్కణంగళ్ *
మాలిస్ వరవు శొల్లి * మరుళ్ పాడుదల్ మెయ్ మ్మై కొలో? **
శోలై మలై పెరుమాస్ * తువరాపది ఎమ్బెరుమాస్ *
ఆలినిలై పెరుమాస్ * అవస్ వార్తై ఉరైక్కిన్ఱవే -9.8**

ప్రాతః కాలంలోనే నిద్రలేచి, భరద్వాజ పక్షి సమూహాలు భక్త వ్యామోహాన్ని కలిగిన స్వామి రాకను గురించి చెప్పే రాగాలాపనలు నిజమవుతాయా? తిరుమాలిరుం శోలై క్షేత్రంలో ఉండేవాడు, ద్వారకకు

అధిపతి, వటపత్రశాయి అయిన స్వామికి సంబంధించిన మాటలను అవి చెబుతున్నాయి.

**44) కోంగలరుమ్ పొళ్గిల్ * మాలిరుమ్ శోలైయిల్ కొట్టైగళ్ మేల్ *
తూంగు పొన్ మాలైగళోడు * ఉడనాయ్ నిన్రు తూంగుగిన్ఱేన్ **
పూంగొళ్ తిరుముగత్తు * మడుత్తూదియ శంగొలియుమ్ *
శార్ ఙ్గ విల్ నాణ్ ఒలియుమ్ * తలైప్పెయ్ వదు ఎళ్ళూన్రు కొలో! -9.9**

గోగుపూలు వ్యాపించిన తోటలను కలిగిన తిరుమాలిరుం శోలై క్షేత్రంలో ఉండే గన్నేరు చెట్ల మీద వేలాడే బంగారు పూలమాలలతో పోలినదాననై ఉన్నాను. స్వామి తన అందమైన ఆధరంలో పెట్టుకుని ఊదిన పాంచజన్య శంఖంనుండి పుట్టిన ధ్వని, శార్ఙ్గమనే స్వామి వింటితాడు ధ్వని నాకు వినిపించేది ఎప్పుడో కదా? (స్వామి రుక్మిణిని అనుగ్రహించినట్లుగా నన్ను అనుగ్రహించేది ఎప్పుడో కదా!)

**45) ** శండొడు కార్ అగిలుమ్ శుమందు * తడంగళ్ పొరుదు *
వందిళియుమ్ శిలంబాఱుడై * మాలిరుమ్ శోలై నిన్ర
శుందరనై ** శురుంబార్ కుళల్ * కోదై తొగుత్తురైత్త *
శెన్దమిళ్ పత్తుమ్ వల్లార్ * తిరుమాల్ అడి శేర్వర్గళే -9.10**

చందనాన్ని, అగరు చెట్లను కొట్టుకొని ప్రవహిస్తూ వచ్చి, సరస్సులను నిండించే నూపురగంగను కల తిరుమాలిరుం శోలై క్షేత్రంలో ఉండే సుందరబాహు స్వామినిగూర్చి, నల్లని కేశ పాశాన్ని కలిగిన గోదాదేవి కూర్చి పలికిన, అందమైన ద్రావిడ భాషలోని పది పాశురాలను చదవగలిగినవారు లక్ష్మీనాథుని శ్రీపాదాలను చేరగలరు.

పెరియ తిరుమొళి:

46)వణ్ కైయాస్ అవుణర్ క్కు నాయగస్ *వేళ్వియిల్ శెన్రు మాణియాయ్
మణ్ కైయాల్ ఇరందాస్ * మరామరమ్ ఏழ్ తుమ్ ఎయ్ ద వలత్తినాస్ **
ఎణ్ కైయాస్ ఇమయత్తుళ్ళాస్ * ఇరుమ్ శోలై మేవియ ఎమ్బిరాస్ *
తిణ్ కైమ్మా తుయర్ తీర్ త్తవస్ * తిరువేంగడమ్ అడై నెంజమే! -1.8.5

గొప్ప ఉదారుడైన మహబలి చేసిన యాగంలో వామనబ్రహ్మచారిగా వచ్చి, తన చేతితో భూమిని యాచించినవాడు, శ్రీరాముడై అవతరించి, ఏడు సాలవృక్షాలను తొలిచినవాడు, హిమాచలంలో ఉండే బదరికాశ్రమం క్షేత్రంలో వేంచేసి ఉండేవాడు, తిరుమాలిరుం శోలై అనే క్షేత్రంలో నివసించేవాడు, గజేంద్రుని ఆర్తిని తీర్చినవాడు అయిన స్వామి వేంచేసి ఉండే వేంకటాద్రి, ఓ మనసా! నీవు చేరు.

47) ** ఉళమ్ కనిందిరుక్కుమ్ ఉన్నైయే పిదట్రుమ్ ***
ఉనక్కన్ఱి ఎనక్కున్బు ఒన్ఱిలాళ్ *
వళంకని పొழిల్ శూழ్ మాలిరుమ్ శోలై *
మాయనే! ఎన్ను వాయ్ వెరువుమ్**
కళంగని ముఱువల్ కారిగై పెరిదు *
కవలైయోడు అవలమ్ శేర్ న్దిరుంద *
ఇళంగని ఇవళుక్కెస్ నినైందిరుందాయ్? *
ఇడవెందై ఎందై పిరానే! -2.7.7

తిరువిడవెందై అనే క్షేత్రంలో ఉండే స్వామీ! ఈ నా కుమార్తె మనస్సు పరిపక్వమైనది. ఈమె నిన్నుగూర్చే పలుకుతుంది. ఈమెకు నీ విషయంలో తప్ప నాపై ప్రేమ కొంచెం కూడా లేదు, అయ్యో! "సమృద్ధిగా పండ్లను కలిగిన తోటలను చుట్టూ కల తిరుమాలిరుం శోలై

క్షేత్రంలో ఉండే ఆశ్చర్యకరమైన వాడా" అని నిన్ను గూర్చి కలవరిస్తున్న
ది. ఓకపండ్లవంటి అందమైన చిరునవ్వును కల ఈ సుందరి మిక్కిలి
మనోవ్యథతో, శరీరక్లేశంతో బాధపడుతున్నది. ఈ లేత వయస్సులోని
కన్యను గూర్చి ఏమని భావిస్తున్నావు?

48) ** శిందై తన్నుళ్ నీంగాదు ఇరుంద తిరువే! * మరువినియ**
మైందా! * అందణ్ ఆలి మాలే! * శోలై మழైకళిజే! **
నందా విళక్కిస్ శుడరే! * నరైయూర్ నిన్ట నంబీ! * ఎస్
ఎందాయ్!ఇందళూరాయ్! *అడియేఱ్కిఱైయుమ్ ఇరంగాయే! -4.9.2

మనసులో ఎల్లప్పుడు ఎడబాయక కుండా నిలచి ఉండే మా
ధనమా! అనుభవించగా, అనుభవించగా ఆనందాన్ని ఇచ్చే యువ
వృషభంలాంటివాడా! అందమైన, చల్లని తిరుమల క్షేత్రంలో ఉండే భక్త
వ్యామోహం కలవాడా! తిరుమాలిరుం శోలై అనే క్షేత్రంలో ఉండే గున్న
ఏనుగువంటివాడా! అఖండమైన దీపం యొక్క తేజస్సువంటివాడా!
తిరు నఱైయూర్ అనే దివ్య దేశంలో ఉండే స్వామీ! గుణపూర్ణా! నా తండ్రీ!
ఇందళూర్ అనే దివ్య దేశంలో ఉండేవాడా! నీకు దాసుని ఈ విషయంలో
కొంచెం కూడా కరుణ లేదే!

49)ఎట్టనై పొழ్ఱుదాగిలుమ్ *
ఎన్టుమ్ ఎన్మనత్తు అగలాదు ఇరుక్కుమ్ పుగழ్*
తట్టలర్ త్త పొన్నే అలర్ కోంగిస్ *
తాழ్ పొழిల్ తిరుమాలిరుమ్ శోలై అమ్
కట్టియై ** కరుంబు ఈన్ట ఇస్ శాట్రై *
కాదలాల్ మరై నాన్గుమ్ మున్నోదియ
పట్టనై * పరవై త్తుయిల్ ఏట్రై *
ఎస్ పణ్బనై అన్టి ప్పాడల్ శెయ్యేనే -7.3.6

త్రుటి కాలం కూడా నా మనసును విడవకుండా ఎల్లప్పుడు నిలచి ఉండే కీర్తిని కలవానిని, బాగా వికసించిన బంగారు వంటి పూలను కల తోటలను నిండుగా కలిగిన తిరుమాలిరుం శోలై అనే క్షేత్రంలో ఉండే తీయని బెల్లపుకట్టివంటివానిని, చెరకునుండి తీసిన తీయని రసంవంటివానిని, ప్రీతితో నాలుగు వేదాలను పూర్వం అధ్యయనం చేసిన పండితుని సముద్రంలో శయనించి ఉత్తముడైన స్వామిని తప్ప ఇంకొకరిని పాడను.

50) శెయోంగు * తణ్ తిరుమాలిరుమ్ శోలై మలై ఉళ్ళైయుమ్ మాయా! * ఎనక్కు ఉరైయాయ్ ఇదు * మళ్ళై నాన్గినుళాయో? ****
తీ ఓంబు కై మళ్ళైయోర్ * శిఱుపులియూర్ చ్చలశయనత్తు ఆయో? * ఉనదు అడియార్ మనత్తాయో? * అఱియేనే! -7.9.7

ఎత్తయిన, చల్లని తిరుమాలిరుం శోలై అనే పర్వతం లో నిత్య వాసం చేసే ఆశ్చర్యకరమైనవాడా! నాకు ఈ విషయాన్ని చెప్పు. నీవు నాలుగు వేదాలలో ఉన్నావా? లేక, అగ్నిలో హోమం చేసే చేతులు కలిగిన వైదికులు నివసించే శిఱు పులియూర్ జలశయనమనే అనే దివ్య దేశంలో ఉండేవాడా! నీ దాసుల మనసులలో ఉన్నావా? నేను తెలియ లేకున్నాను.

51) మంజుయర్ మామది తీండ నీండ *
మాలిరుమ్ శోలై మణాళర్ వందు * ఎస్
నెంజుళ్ళుమ్ కణ్ణుళ్ళుమ్ నిన్దు నీంగార్ *
నీర్మలైయార్ కొల్ నినైక్క మాట్టేస్ *
మంజుయర్ పొన్మలై మేల్ ఎఱ్ఱన్ద*
మా ముగిల్ పోన్దుళర్ వందు కాణీర్ *
అంజిలై ప్పుళ్ళుమ్ ఒన్ఱేఱి వందార్ *
అచ్చో ఒరువర్ అఱ్ఱగియవా! -9.2.8

మేఘాలు స్పృశించే గొప్ప చంద్రుని అంటుకునే రీతిలో ఎత్తులో ఉండే తిరుమాలిరుం శోలై పర్వతంలో వేంచేసి ఉన్న స్వామి వచ్చి నా మనసులో, కన్నులలో నిలిచి ఉన్నాడు. నన్ను విడిచి వెళ్లడం లేదు. ఈయన తిరునీర్మలై అనే దివ్యదేశంలో ఉండే స్వామి కాబోలు
తెలియలేను. మేఘ మండల పర్యంతం ఎత్తైన కొండపై ఉండే గొప్ప మేఘంవలె ఇతడు ఉన్నాడు. వచ్చి చూడండి. ఈయన అందమైన లెక్కలను కల గరుడునిపై అధిరోహించి వచ్చాడు. ఆహా! ఈయన అందం ఎంత ఆశ్చర్యకరం అయినది!

52) ** ముందుఱ ఉరైక్కేస్ విరైక్కుழల్ మడవార్ కలవియై *
విడు తడుమాఱల్ *
అందరమ్ ఏழుమ్ అలైకడల్ ఏழుమ్ ఆయ *
ఎస్ అడిగళ్ తమ్ కోయిల్ **
శందొడు మణియుమ్ అణి మయిల్ తழైయుమ్ *
తழువి వందు అరువిగళ్ నిఱైందు *
వందిழి శారల్ మాలిరుమ్ శోలై *
వణంగుదుమ్ వా మడ నెంజే! -9.8.1

నాకు విధేయమైన ఓ మనసా! ముందుగా చెబుతున్నాను విను. సువాసన కలిగిన కాంతలతో సంబంధాన్ని కలిగినవాడపై బాధపడకుండా, వారిని విడిచి పెట్టు. ఏడు ద్వీపాలుగా, ఏడు పర్వతాలుగా, ఏడు సముద్రాలుగా అయిన స్వామి నివసించే చోటు, గంధపు చెట్లను, మణులను, అందమైన నెమలి పింఛాలను తీసుకుని వచ్చే సెలయేళ్ల తో నిండిన కొండ చరియలను కలిగినది అయిన తిరుమాలిరుం శోలై పర్వతాన్ని నమస్కరిద్దాం, రా.

53)ఇణ్డైయుమ్ పునలుమ్ కొణ్డు ఇడై ఇన్ది*

ఎఱ్ఱుమినో తఱ్ఱుదుమ్ ఎన్ఱు * ఇమైయోర్

అణ్డరుమ్ పరవ అరవణై త్తుయిన్ఱ *

శుడర్ ముడిక్కడవుళ్ తమ్ కోయిల్ **

విణ్డలర్ తూళి వేయ్ వళర్ పురవిల్ *

విరై మలర్ క్కుటింజియిస్ నఱుమ్ తేస్ *

వణ్డమర్ శారల్ మాలిరుమ్ శోలై *

వణంగుదుమ్ వా మడ నెంజే! -9.8.2

విధేయమైన మనసా! "పూల మాలికలను, పవిత్రమైన నీటిని తీసుకొని, నిరంతరం రండి. భగవంతుని ఆశ్రయిద్దాం" అని నిత్య సూరులు, ఈ బ్రహ్మాండంలోనివారు స్తుతించగా, ఆదిశేషునిపై నిద్రించినవాడు, ప్రకాశించే కిరీటాన్ని కలవాడు అయిన భగవంతుని యొక్క నివాసం, చక్కగా వికసించిన పూల పరాగాన్ని కలిగినది, వెదుళ్ళం పెరిగే ప్రాంతాలను కలిగినది, వికసించిన కుటింజి పూలలో పరిమళించేది, తీయని తుమ్మెదలు కల కొండచరియలు కలిగినది అయిన తిరుమాలిరుం శోలైను నమస్కరిద్దాం, రా!

54)పిణి వళర్ ఆక్కై నీంగ నిన్ఱేత్త *

ప్పెరునిలమ్ అరుళిల్ ముస్ అరుళి *

అణి వళర్ కుఱళాయ్ అగల్ ఇడమ్

ముఱ్ఱుమ్ ఎమ్ అడిగళ్ తమ్ కోయిల్**

కణి వళర్ వేంగై నెడు నిలమ్ అదనిల్ *

కుఱవర్ తమ్ కవణిడై త్తురంద *

మణి వళర్ శారల్ మాలిరుమ్ శోలై *

వణంగుదుమ్ వా మడ నెంజే! -9.8.3

విధేయమైన మనసా! దుఃఖాన్ని కలిగించే ఈ శరీరం తొలగిపోవాలని గొప్పదైన ఈ లోకం స్తుతించగా, పూర్వం దయతో అనుగ్రహించినవాడు, అందమైన, త్రివిక్రముడుగా పెరిగేవాడైన వామనుడై, విశాలమైన భూమిని అంతటిని కొలిచినవాడైన మా స్వామి నివసించే ప్రదేశం, గణికులు వర్ధిల్లే చోటు, కారుతుమ్మ వృక్షాలు పెరిగే చోటు, విశాలమైన భూమిలో కిరాతులు తన వడిసెలను విసిరే చోటు, మణులు వర్ధిల్లే కొండచరియలు కద చోటైన తిరుమాలిరుం శోలైను నమస్కరిద్దాం, రా.

55)శూర్మైయిలాయ పేయ్ ములై శువైత్తు *
చ్చుడు శరమ్ అడు శిలై త్తురందు *
నీర్మై ఇలాద తాడగై మాళ *
నినైందవర్ మనమ్ కొణ్డ కోయిల్ **
కార్ మలి వేంగై కోంగలర్ పుఱవిల్ *
కడిమలర్ క్కుఱింజి ఇన్నఱుమ్ తేన్ *
వార్ పునల్ శూழ్ తణ్మాలిరుమ్ శోలై *
వణంగుదుమ్ వా మడ నెంజే! -9.8.4

విధేయమైన మనసా! క్రూరమైన స్వభావం కలిగిన, పిశాచి అయిన పూతన పాలను తాగి, దహించే బాణాలను బాధించే ధనస్సులో ప్రయోగించి, ఏమాత్రం దయ లేని తాటక వధింపబడాలి అని తలచిన స్వామి అభిమానించిన దివ్యదేశం, మేఘ మండల పర్యంతంగా ఎదిగిన కొండ తుమ్మ వృక్షాలు, కొండగోగు చెట్లు పెరిగిన ప్రాంతాలను కలిగినది, పరిమళించే కుఱింజి పూలలోని తీయని మంచి సువాసన కల తీయని తేనె ప్రవాహాలను చుట్టూ కలిగినది అయిన తిరుమాలిరుం శోలై దివ్య దేశాన్ని నమస్కరిద్దాం, రా.

56)వణంగలిల్ అరక్కస్ శెరుక్కళిత్తు అవియ *
మణి ముడి ఒరుపదుమ్ పురళ
అణంగు ఎழுన్దు అవస్ తస్ కవందమ్ నిన్ఱాడ
అమర్ శెయ్ ద అడిగళ్ తమ్ కోయిల్ **
పిణంగలిల్ నెడువేయ్ నుది ముగమ్ కిழிప్ప *
ప్పిరశమ్ వందిழி దర పెరుంతేస్
మణంగమழ్ శారల్ మాలిరుమ్ శోలై
వణంగుదుమ్ వా మడ నెంజే! -9.8.5

విధేయమైన మనసా! "నన్ను రెండుగా చీల్చినా ఎవరికీ నమస్కరించను" అని ఏమాత్రం నమ్రత లేకుండా ఉండే రావణుడు అనే రాక్షసుడు యుద్ధ రంగంలో నశించేటట్లు, మణులు పొదిగిన అతని పది కిరీటాలు కిందపడి దొర్లేటట్లు, అతని మొండెం దయ్యం పట్టినట్లుగా ఆడేటట్లుగా యుద్ధం చేసిన స్వామి నివసించే చోటు తిరుమాలిరుం శోలై అనే పర్వతం. ఇక్కడ ఈ పర్వతంలోని కొండచరియల లో ఒకదానితో ఇంకొకటి పెనవేసుకొని ఎదిగిన వెదుళ్ళ చివరలు పగులగా, అక్కడ తేనెటీగలు వచ్చి వాలుతున్నాయి. అక్కడ నుండి కారే తేనె సువాసనలను వెదజల్లుతున్నది. ఇటువంటి తిరుమాలిరుం శోలై పర్వతాన్ని నమస్కరిద్దాం, రా.

57)విడమ్ కలందు అమర్ న్ద అరవణైత్తుయిన్ఱు *
విళంగనిక్కు ఇళమ్ కన్ఱు విశిఱి *
కుడమ్ కలందు ఆడి క్కురవై ముస్ కోత్త *
కూత్త ఎమ్ అడిగళ్ తమ్ కోయిల్ **
తడమ్ కడల్ ముగందు విశుంబిడై ప్పిళిఱ *
త్తడవరై క్కళిఱెన్ఱు మునిందు *

మడంగల్ నిన్ను అదిరుమ్ మాలిరుమ్ శోలై *

వణంగుదుమ్ వా మడ నెంజే! -9.8.6

విధేయమైన మనసా! విషాన్ని కలిగిన ఆది శేషుడనే పాన్పుపై నిద్రించి, పెలగ పండులోని అసురుని వధించడంకోసం ఇంకొక అసురుడు ఆవేశించిన లేగదూడను విసిరికొట్టి, కుంభ నృత్యాన్ని చేసి, రాక్షస క్రీడను చేసిన గొప్ప నటుడైన మా స్వామి నివసించే చోటు తిరుమాలిరుం శోలై అనే క్షేత్రం. ఇక్కడ ఉండే సింహం, విశాలమైన సముద్రంలోని నీటిని తాగి, ఆకాశంలో వ్యాపించి గర్జించే మేఘాన్నిచూచి ఏనుగు అని భావించి, దానిపై కోపించి నిలిచి గర్జనలు చేస్తున్నది. ఇటువంటి ఈ క్షేత్రాన్ని నమస్కరిద్దాం, రా.

58)తేనుగస్ ఆవి పోయ్ ఉగ అంగోర్ *

శెఱ్ఱుమ్ తిరళ్ పనంగని ఉదిర *

తాస్ ఉగందు ఎఱింద తడమ్ కడల్ వణ్ణర్ *

ఎణ్ణి ముస్ ఇడమ్ కొండ్ర కోయిల్ **

వానగచ్చోలై మరదగ చ్చాయల్

మామణిక్కల్ అదర్ నిఱైందు *

మాస్ నుగర్ శారల్ మాలిరుమ్ శోలై *

వణంగుదుమ్ వా మడ నెంజే! -9.8.7

విధేయమైన మనసా! ధేనుకుడు అనే అసురుని ప్రాణం పోయి నశించేటట్లుగా అతనిని, అక్కడ దట్టంగా పండిన తాటి చెట్టులోని పళ్ళు రాలేటట్లు ఆ చెట్టుపై ఆనందంగా విసిరిన వాడు విశాలమైన సముద్రం వర్ణం వంటి వర్ణం కలవాడు పూర్వం ఆశపడి నివాసం చేసిన చోటు తిరుమాలిరుం శోలై అనే క్షేత్రం. ఇక్కడ కొండచరియలలో ఆకాశం అంత ఎత్తు పెరిగిన తోటల కాంతులతో మరతక మణుల కాంతులు

ప్రసరిస్తున్నాయి. ఇక్కడ దారుల నిండుగా నీల రత్నాలు నిండి ఉన్నాయి. ఇక్కడ కొండచరియలలో లేళ్ళు మేస్తున్నాయి. ఇటువంటి ఈ పర్వతాన్ని నమస్కరిద్దాం, రా.

59)పుద మిగు విశుంబిల్ పుణరి శెన్ఱు
అణవ పొ్రుకడల్ అరవణై త్తుయిన్ఱు *
పద మిగు పరియిస్ మిగు శినమ్ తవిర్ త్త *
పని ముగిల్ వణ్ణర్ తమ్ కోయిల్ **
కద మిగు శినత్త కడ తడ క్కళిట్రిస్ *
కవుళ్ వழி క్కళివండ్లు పరుగ *
మద మిగు శారల్ మాలిరుమ్ శోలై *
వణంగుదుమ్ వా మడ నెంజే! -9.8.8

విధేయమైన మనసా! మేఘాలతో నిండిన ఆకాశాన్ని తాకే ఈ విధంగా కెరటాలు ఎత్తుగా లేచే సముద్రంలో ఆదిశేషుడనే పాన్పుగా నిద్రించి, మిక్కిలి త్వరను కలిగిన కేశి అనే అసురుని కోపాన్ని తీర్చినవాడు, చల్లని మేఘం వంటి వర్ణాన్ని కలవాడు అయిన నివసించే చోటు తిరుమాలిరుం శోలై అనే క్షేత్రం. ఇక్కడ కొండచరియలలో సంచరించే, చాలా కోపాన్ని కలిగిన మదపుటేనుగు గండస్థలంనుండి అధికంగా కారే మదజలాన్ని తుమ్మెదలు తాగుతున్నాయి. అటువంటి ఈ పర్వతాన్ని నమస్కరించ నమస్కరిద్దాం, రా.

60)పుందియిల్ శమణర్ పుత్తర్ ఎన్ఱివర్గళ్ *
ఒత్తన పేశవుమ్ ఉగందిట్టు *
ఎందై పెమ్మానార్ ఇమైయవర్ తలైవర్ *
ఎణ్ణి ముస్ ఇడమ్ కొణ్డ కోయిల్ **

శందన పొళిలిస్ తాళ్ శినై నీళ్ల్ *

తాళ్ వరై మగళిర్గళ్ నాళుమ్ *

మందిరత్తు ఇరైంజుమ్ మాలిరుమ్ శోలై *

వణంగుదుమ్ వా మడ నెంజే! -9.8.9

బుద్ధిలేని జైనులు, బౌద్ధులు అనే వీరు వీరికి తగినట్లు చెప్పగా సంతసించి, మా తండ్రి అయిన స్వామి, నిత్య సూరి నాయకుడు పూర్వం అభిమానించి నివసించే దివ్యదేశం తిరుమాలిరుం శోలై అనే క్షేత్రం. ఇక్కడ ఉండే చందనపు తోటలలో కిందకు వాలిన కొమ్మల నీడలో కొండ జాతి స్త్రీలు నివసిస్తారు. వారు నిత్యం మంత్రాన్ని ఆరాధిస్తారు. అటువంటి ఈ క్షేత్రాన్ని నమస్కరిద్దాం, రా.

61) ** వణ్డమర్ శారల్ మాలిరుమ్ శోలై *

మామణి వణ్ణరై వణంగుమ్ *

తొణ్డరైప ప్పరవుం శుడర్ ఒళి నెడు వేల్ *

శూళ్ వయలాలి నన్నాడన్ **

కణ్ణ నల్వేలి మంగైయర్ తలైవన్ *

కలియన్ వాయ్ ఒలి శెయ్ ద పనువల్ *

కొణ్డివై పాడుమ్ తవమ్ ఉడైయార్గళ్ *

ఆళ్వర్ ఇక్కురై కడల్ ఉలగే -9.8.10

తుమ్మెదలు ఉండే కొండచరియల కలిగిన తిరుమాలిరుం శోలై అనే క్షేత్రంలో నివసించే గొప్ప నీలమణివంటి వర్ణాన్ని కలిగిన స్వామిని నమస్కరించే దాసులను స్తుతించేవారు, గొప్పగా ప్రకాశించే, పొడవైన వేలాయుధాన్ని కలవారు, చుట్టూ పంట పండే క్షేత్రాలను కల తిరువాలి అనే దివ్య దేశంలో నివసించేవారు, మొగలి పూలు పూచే తిరుమంగై నగరానికి నాయకులు అయిన తిరుమంగై ఆళ్వార్ పాడినవి, శబ్ద పూర్తితో

కూడినవి అయిన ఈ పాటలను పాడగల తపస్సును గలవారు ధ్వనించే ఈ సముద్రాన్ని చుట్టూ కల లోకాన్ని పాలిస్తారు.

62) **మూవరిల్ ముస్ ముదల్వస్* ముళ్గిబ్గార్ కడలుళ్ కిడందు*
పూవలర్ ఉంది తన్నుళ్ * పువనమ్ పడైత్తు ఉణ్డుమిళ్గ్ న్ద **
దేవర్ కళ్ నాయగనై * త్తిరుమాలిరుమ్ శోలై నిన్ట *
కోవలర్ గోవిందనై * క్కొడి ఏరిడై కూడుంగొలో? -9.9.1

త్రిమూర్తులలో ప్రధానమైనవాడు, గొప్పగా ధ్వనించే సముద్రంలో పరుండి, తామరపూవు పెరిగిన నాభిలో లోకాలను అన్నిటిని సృష్టించినవాడు, ప్రళయకాలంలో వానిని తన కడుపు లోపల పెట్టుకున్నవాడు, మళ్లీ ఆ సమయం పూర్తి అయిన తర్వాత బయట పెట్టినవాడు, నిత్యసూరినాయకుడై తిరుమాలిరుం శోలై అనే క్షేత్రంలో ఉండేవాడైన, గోపాలుర గోవిందుని తీగ వంటి నడుమును కల నా కుమార్తె కలువగలదా?

63) పునై వళర్ పూమ్ పొళ్గిలార్ *పొన్ని శూళ్ అరంగ నగరుళ్**
మునైవనై * మూవులగుమ్ పడైత్త * ముదల్ మూర్ త్తి తన్నై *
శినై వళర్ పూమ్ పొళ్గిల్ శూళ్ * తిరుమాలిరుమ్ శోలై నిన్టాస్ *
కనై కళ్గల్ కాణుంగొలో? * కయఱ్కణ్ణి ఎమ్ కారిగైయే -9.9.2

పొన్న చెట్లు దట్టంగా పెరిగిన పూల వనాలను కలిగినది, కావేరి నదిని చుట్టూ కలిగినది అయిన శ్రీరంగ నగరంలో ఉండే ప్రధానుడు, ముల్లోకాలను సృష్టించిన ఆదిమూర్తి, కొమ్మలు పెరిగిన పూల తోటలను చుట్టూ కల తిరుమాలిరుం శోలై క్షేత్రంలో ఉండేవాడైన స్వామియొక్క, మంజీరాలతో ధ్వనించే పాదాలను చేపలవంటి కన్నులు కల, నా అందమైన కుమార్తె చూడగలదా?

64)ఉణ్డు ఉలగు ఏழ్నైయుమ్ * ఒరు పాలగస్ ఆలిలై మేల్ *
కణ్ తుయిల్ కొణ్డుగంద * కరు మాణిక్క మామలైయై **
తిణ్ తిరల్ మా కరి శేర్ * తిరుమాలిరుమ్ శోలై నిన్ట *
అణ్డర్ తమ్ కోవినై ఇన్టు * అణుగుంగొల్? ఎస్ ఆయిరుழ్గియే -9.9.3
ఏడు లోకాలను ఆరగించి, సాటి లేని బాలకుడై, మర్రి ఆకుపై నిద్రించి సంతసించిన గొప్ప నీలమణి పర్వతంవంటివాడు, మిక్కిలి బలాన్ని కలిగిన గొప్ప ఏనుగులు ఉండే తిరుమాలిరుం శోలై అనే క్షేత్రంలో నివసించేవాడైన బ్రహ్మాండాధిపతిని గొప్ప ఆభరణంవంటి నా కుమార్తె సమీపిస్తుందా?

65)శింగమదాయ్ అవుణస్ * తిరలాగమ్ ముస్ కీణ్డు ఉగంద *
పంగయ మామలర్ క్కణ్ * పరనై ఎమ్ పరంజుడరై **
తింగళ్ నన్మా ముగిల్ శేర్ * తిరుమాలిరుమ్ శోలై నిన్ట *
నంగళ్ పిరానై ఇన్టు * నణుగుంగొల్? ఎస్ నన్నుదలే -9.9.4
నరసింహ రూపాన్ని ధరించినవాడై, పూర్వం హిరణ్యకశిపుని దృఢమైన వక్షస్థలాన్ని చీల్చి, సంతసించిన పుండరీకాక్షుడు, పరమాత్మ, పరంజ్యోతి, చంద్రుడు, గొప్ప మబ్బులు చేరి ఉండే తిరుమాలిరుం శోలై క్షేత్రంలో ఉండేవాడైన మన ఉపకారకుని అందమైన ముఖాన్ని కల నా కుమార్తె సమీపిస్తుందా?

66)దానవస్ వేళ్వి తన్నిల్ * తనియే కుఅళాయ్ నిమిర్ న్దు *
వానముమ్ మణ్ణగముమ్ * అళంద తిరివిక్కిరమస్ **
తేనమర్ పూమ్బొழిల్ శూழ్* తిరుమాలిరుమ్. శోలై నిన్ట *
వానవర్ కోనై ఇన్టు * వణంగి త్తొழ వల్లళ్ కొలో? -9.9.5

మహాబలి అనే దానవుడు చేసిన యజ్ఞంలో వామనబ్రహ్మచారియై వెళ్లి, పై లోకాన్ని, భూలోకాన్ని కొలిచిన త్రివిక్రముడు, తేనె స్రవించే పూలతో నిండిన తోటలను చుట్టూ కలిగిన తిరుమాలిరుం శోలై క్షేత్రంలో ఉండే నాథుడు అయిన స్వామిని నా కుమార్తె నమస్కరించి ఆశ్రయించగలదా?

67) **నేశమ్ ఇలాదవర్ క్కుమ్ *నినైయాదవర్ క్కుమ్ అరియాస్***
వాశమలర్ ప్పొళిల్ శూళ్ * వడ మామదురై ప్పిఅందాస్ **
తేశమెల్లామ్ వణంగుమ్ * తిరుమాలిరుమ్ శోలై నిన్ట *
కేశవ నంబి తన్నై * క్కెడ్డై ఒణ్కణ్ణి కాణుంగొలో? -9.9.6

తన విషయంలో స్నేహం లేనివారికి, తనను భావించనివారికి దుర్లభుడు, సువాసన కలిగిన పూల తోటలను చుట్టూ కలిగిన ఉత్తర దేశంలోని మధురానగరంలో జన్మించినవాడు, దేశం అంతా నమస్కరించగా తిరుమాలిరుం శోలై అనే క్షేత్రంలో ఉన్నవాడైన కేశవుని చేపలవంటి అందమైన కన్నులను కలిగిన నా కుమార్తె సేవిస్తుందా?

68)పుళ్ళినై వాయ్ పిళందు * పొరు మా కరి కొమ్బొశిత్తు *
కళ్ళచ్చగడు ఉదైత్త * కరు మాణిక్క మామలైయై **
తెళ్ళరువి కొళ్ళిక్కుమ్ * తిరుమాలిరుమ్ శోలై నిన్ట *
వళ్ళలై వాణుదలాళ్ * వణంగి త్తొళ వల్లళ్ కొలో? -9.9.7

కొంగ రూపంలో వచ్చిన అసురుని నోటిని చీల్చి, గొప్పగా పోరాడే కువలయపీడం అనే ఏనుగు దంతాన్ని పీకి, కపటపు బండిని తన్నిన గొప్ప నీలమాణిక్య పర్వతంవంటివాడు, స్వచ్ఛమైన నీటి ధారలు ప్రవహించే తిరుమాలిరుం శోలై క్షేత్రంలో ఉండే ఉదారుని అందమైన ముఖాన్ని కలిగిన నా కుమార్తె నమస్కరించ గలదా?

**69)పార్ త్తనుక్కన్టు అరుళి * ప్పారదత్తొరు తేర్ ముస్ నిన్టు *
కాత్తవస్ తన్నై * విణ్ణోర్ కరు మాణిక్క మామలైయై **
తీర్ త్తనై ప్పూమ్ పొళిల్ శూళ్ * తిరుమాలిరుమ్ శోలై నిన్ట*
మూర్ త్తియై క్కై తొళువుమ్ * ముడియుంగొల్? ఎస్ మొయ్ కుళలే** -
9.9.8

అర్జునునకు పూర్వం అనుగ్రహించి, భారత యుద్ధంలో సాటిలేని రథంలో ముందు ఉండి, అతనిని రక్షించినవాడు, నిత్యసూరులకు అధిపతి, గొప్ప నీలమణివంటి పర్వతం, పరమపవిత్రుడు, పూల తోటలను చుట్టూ కల తిరుమాలిరుం శోలై క్షేత్రంలో ఉండే మూర్తి అయిన స్వామిని దట్టమైన కొప్పును కలిగిన నా కుమార్తె నమస్కరించగలదా?

70) వలంపురి ఆళియనై * వరైయార్ తిఱళ్ తోళస్ తన్నై *
పులమ్ పురి నూలవనై * ప్పొళిల్ వేంగడ వేదియనై **
శిలంబియల్ ఆఱుడైయ * తిరుమాలిరుమ్ శోలై నిన్ట *
నలమ్ తిగళ్ నారణనై * నణుగుంగొల్? ఎస్ నన్నుదలే -9.9.9

దక్షిణావర్త శంఖాన్ని చేతిలో ధరించినవాడు, పర్వతం వంటి దృఢమైన భుజాలను కలవాడు, అందమైన యజ్ఞోపవీతాన్ని కలవాడు, తోటలను కల వేంకటాచలంలో ఉండే వేదవేద్యుడు, నూపురగంగ ప్రవహించే తిరుమాలిరుం శోలై క్షేత్రంలో ఉండేవాడు, కల్యాణ గుణాలతో ప్రకాశించేవాడైన నారాయణుని అందమైన ముఖాన్ని కల నా కుమార్తె సమీపిస్తుందా?

**71) ** తేడఱ్కు అరియవనై * త్తిరుమాలిరుమ్ శోలై నిన్ట *
ఆడల్ పఱవైయనై * అణి ఆయిళై కాణుమ్ ఎన్ఱు **

**మూడ క్కొడి మదిళ్ శూழ్ * మంగైయార్ కలికన్ది శొన్న **
పాడల్ పనువల్ పత్తుమ్ * పయిల్వార్ క్కిల్లై పావంగళే** -9.9.10

వెదకడానికి దుర్లభుడైనవాడు, తిరుమాలిరుం శోలై క్షేత్రంలో ఉండేవాడు, ఆనందంతో ఆడే గరుడుని వాహనంగా కల స్వామిని అందమైన ఆభరణాలను అలంకరించుకున్న నా కుమార్తె సేవించగలదా?" అని అంటూ, భవనాలతో, ధ్వజాలు కలిగిన ప్రాకారాలతో చుట్టబడి ఉండే తిరు తిరుమంగై నగరానికి ప్రభువు అయిన తిరుమంగై ఆళ్వార్లు పలికిన ఈ పది పాశురాలను నేర్చినవారికి పాపాలు ఉండవు.

72) పత్తర్ ఆవియై * పాల్ మదియై * అణి
త్తొత్తై * మాలిరుమ్ శోలై త్తొழுదు పోయ్ **
ముత్తినై మణియై * మణిమాణిక్క
విత్తినై * శెన్ఱు విణ్ణగర్ క్కాణ్డుమే** -10.1.8

భక్తులకు ఆత్మ, పాలవలె తెల్లని చంద్రుడు, పూల మాలికలను అలంకరించుకున్నవాడైన స్వామిని తిరుమాలిరుం శోలై క్షేత్రంలో సేవించి వెళ్లి, ముత్యంవంటివాడు, మణి వంటివాడు, విలువ కలిగిన మాణిక్యం వంటివాడు, జగత్ కారణుడైన ఆ స్వామిని తిరువిణ్ణగర్ అనే క్షేత్రంలో సేవిద్దాం.

73)) మంజుఉ మాలిరుమ్ శోలై *నిన్ఱ మణాళనార్ *
నెంజమ్ నిఱై కొండు పోయినార్ *నినైగిన్ఱిలర్ **
వెంజుడర్ పోయ్ విడియామల్ *ఎవ్విడమ్ పుక్కదో! *
నైంజు ఉడలమ్ తుయిన్ఱాల్ *నమక్కు ఇని నల్లదే** -11.2.8

మేఘాలు నివసించే తిరుమాలిరుం శోలై క్షేత్రంలో ఉండే స్వామి నా మనసులోని సొబగును పూర్తిగా తీసుకొని పోయినాడు. దానిని

గూర్చి అతడు ఏమి భావించడం లేదు. సూర్యుడు తెల్లవారకుండా ఎక్కడికి పోయాడో తెలియదు. శిథిలమైన శరీరం నశిస్తే మనకు మంచిదే.

74) తేనొడు వణ్డాలుమ్ * తిరుమాలిరుమ్ శోలై ***
తాస్ ఇడమా క్కొణ్డాస్ * తడమలర్ క్కణ్ణిక్కాయ్ **
ఆన్వైై ఏழ్ఫన్టు అడర్ త్తాఱ్కు * ఆళానార్ అల్లాదార్ *
మానిడవర్ అల్లర్ ఎన్టు * ఎస్ మనత్తే వైత్తేనే -11.7.9

తేనెతో పాటు తుమ్మెదలు ఆడే తిరుమాలిరుం శోలై అనే క్షేత్రాన్ని తనకు నివాస స్థానంగా కలవాడు, విశాలమైన, పూలవలె అందమైన నేత్రాలను కల నీలాదేవి కోసం ఏడు ఎద్దులను చంపినవానికి దాసులు కానివారు మానవులు కారు అని నా మనసులో నిలుపుకున్నాను.

తిరుక్కుఱుమ్ దాణ్డగమ్:

75)పాయిరుమ్ పరవై తన్నుళ్ * పరువరై తిరిత్తు * వానోర్
క్కాయ్ ఇరుందు అముదమ్ కొణ్డ * అప్పనై ఎమ్బిరానై **
వేయ్ ఇరుమ్ శోలై శూழ్ న్దు * విరి కదిర్ ఇరియ నిన్ట *
మాలిరుమ్ శోలై మేయ * మైందనై వణంగినేనే -3

విశాలమైన పాలసముద్రంలో మందర పర్వతాన్ని తిప్పి, దేవతలకు అమృతాన్ని ఇచ్చిన స్వామి, నాకు ఉపకారకుడు, ఎత్తయిన వెదురు పొదలు చుట్టూ కల, వికసించిన సూర్యుడు ఎత్తుగా సంచరించే తిరుమాలిరుం శోలై క్షేత్రాన్ని అభిమానించినవాడు, గొప్ప బలం కలిగినవాడైన స్వామిని నమస్కరించాను.

తిరునెడుందాండకమ్:

76)పొన్నానాయ్ పొళిలేఱుమ్ కావల్ పూండ*
పుకళనాయ్ ఇకళ్ వాయ తొండనేస్ నాస్*
ఎస్ ఆనాయ్ ఎస్ ఆనాయ్ ఎన్టలల్లాల్ *
ఎస్ అటివస్ ఏఱుయేస్ ఉలకమేత్తుమ్**
తెన్నానాయ్ వడవానాయ్ కుడపాలానాయ్*
కుణపాల మదయానాయ్ ఇమైయోర్ క్కెన్నుమ్
మున్నానాయ్* పిన్నానార్ వణంగుమ్ శోది*
తిరుమూళికళత్తానాయ్ ముదలానాయే. 10

బంగారంవంటివాడవై, ఏడు లోకాలను రక్షించే కీర్తిని కలవాడా! నిందనే స్వభావంగా కల నేను "నా గజమా! నా గజమా! "అని అనడం తప్ప ఏమీ తెలియనివాడను. నీచుడను. లోకులు స్తుతించే, దక్షిణ దిక్కులో తిరుమాలిరుం శోలై) ఉండే ఏనుగువంటి వాడవై, ఉత్తర దిక్కులో (తిరుమలలో) ఉండే ఏనుగు వంటివాడవై, పడటి దిక్కులో (శ్రీరంగంలో) ఉండే ఏనుగువంటివాడవై, తూర్పు దిక్కులో(తిరుక్కణ్ణపురంలో)ఉండే మదపుటేనుగు వంటివాడవై, నిత్యులకు ఎల్లప్పుడు ముందుండేవాడవై, అనంతరకాలంలోవారు ఆశ్రయించేటట్లుగా తేజః స్వరూపుడవై, తిరుమూళిక్కళమ్ అనే క్షేత్రంలో నివసించే కారణభూతుడవు నీవు.

ఇరణ్డామ్ తిరువందాది:

77)ఉణర్ న్దాయ్ మఱై నాన్గుమ్ * ఓదినాయ్ నీది *
మణందాయ్ మలర్మగళ్ తోళ్ మాలే! ** - మణందాయ్ పోయ్

వేయిరుమ్ శారల్ * వియల్ ఇరు ఞాలమ్ శూழ్ *
మాయిరుమ్ శోలై మలై -48

భక్తుల విషయంలో వ్యామోహాన్ని కల స్వామీ! నీవు సృష్టి ఆరంభంలో నాలుగు వేదాలను స్మరించావు. నీతి శాస్త్రాలను వచించావు. లక్ష్మీదేవి భుజాలను ఆలింగనం చేసుకొన్నావు. వెదుళ్ళను కల కొండ చరియలను కలిగిన, ఆశ్చర్యాన్ని కలిగించే, విశాలమైన భూమితో చుట్టబడి ఉండే, ఎత్తయిన, విశాలమైన తోటలను కల తిరుమాలిరుం శోలైకు వెళ్లి చేరావు.

78)వెఱ్ఱెన్ఱు ఇరుమ్ శోలై * వేంగడమ్ ఎన్ఱివ్విరండుమ్ *
నిఱ్ఱెన్ఱు నీ మదిక్కుమ్ నీర్మై పోల్ ** - నిఱ్ఱెన్ఱు
ఉళమ్ కోయిల్ ఉళ్ళుమ్ వైత్తుళ్నినేస్ * వెళ్ళ
త్తిళమ్ కోయిల్ కైవిడేల్ ఎన్ను -54

పర్వతాలైన తిరుమాలిరుం శోలై, వెంకటాద్రి అనే ఈ రెండు నివాసస్థలమని నీవు అభిమానించే స్వభావంవలె, ఎంతో అభిమానంతో నా హృదయంలో నిన్ను ఉంచుకొని, నా మీద ఉండే ప్రీతితో నీవు నీకు బాలాలయంవంటి క్షీరాబ్ధిని విడువవద్దని ప్రార్థించాను.

శిఱియ తిరుమడల్:

79)కణ్ణమంగై
క్కారార్ మణి నిఱ క్కణ్ణనూర్ విణ్ణగరమ్ *
శీరార్ కణపురమ్ శేఱై తిరువ(ఱ్ఱ)న్దూర్ *
కారార్ కుడందై కడిగై కడల్ మల్లై *

ఏరార్ పొళిల్ శూళ్ ఇడవెందై నీర్మలై *
శీరారుమ్ మాలిరుమ్ శోలై తిరుమోగూర్

కణ్ణమంగై క్షేత్రం, నీలమణి వర్ణుడైన శ్రీకృష్ణుని ఊరు తిరువిణ్ణగరం, సంపద నిండిన, సుందర కృష్ణుని క్షేత్రం తిరుచ్చేఱై, తిరువళ్ళూర్, శ్రమను తీర్చే కుంభకోణం, చోళసింహ పురం, మహాబలిపురం, చక్కని తోట చుట్టూ కల తిరువిడవెందై, తిరునీర్మలై, చక్కని తిరుమాలిరుం శోలై క్షేత్రం తిరుమోగూర్ క్షేత్రం

పెరియ తిరుమడల్:

80)తెన్ననుయిర్ పొఱుప్పుమ్ దెయ్వ వడమలైయుమ్

దక్షిణ దిక్కులో ఉండే ఉన్నతమైన తిరుమాలిరుం శోలై పర్వతం, దివ్యమైన, ఉత్తర దిక్కులో ఉండే వేంకటాచలం

81)మిన్ని మఱైళ తవళ్ళుమ్ వేంగడత్తెస్ విత్తగనై *
మన్నునై మాలిరుమ్ శోలై మణాళనై *
కొన్నవిలుమ్ ఆళ్ళిప్పడైయానై

మేఘాలు మెరుస్తూ సంచరించే వేంకటాద్రిలోని ఆశ్చర్యం కలిగించే గుణాలను లీలలను కల సర్వేశ్వరుడు, సర్వేశ్వరుడైన తిరుమాలిరుం శోలైలోని వల్లభుడు, శత్రువులను వధించే చక్రాన్ని ఆయుధంగా కలవాడు.

తిరువాయ్ మొళ్ళి:

82) కిళర్ ఒళి ఇళమై * క్కెడువదస్ మున్నమ్ *
వళర్ ఒళి మాయోస్ * మరువియ కోయిల్ **
వళర్ ఇళమ్ పొళ్ళిల్ శూళ్ * మాలిరుమ్ శోలై *
తళర్విలరాగిల్ * శార్వదు శదిరే -2.10.1

వృద్ధి చెందే ప్రకాశాన్ని కల యవ్వనం చెడి పోవడానికి ముందే నిత్యం వృద్ధి చెందే ప్రకాశాన్ని కల పరంజ్యోతి అయిన భగవంతుడు నిత్య వాసం చేసే చోటు, అభివృద్ధి చెందుతున్న పచ్చని తోటలను కలిగినది అయిన తిరుమాలిరుం శోలై అనే పర్వతాన్ని ఏ విధమైన శ్రమ లేకుండా చేరడమే మన స్వరూపానికి తగినది.

83)శదిర్ ఇళ మడవార్ * తాళ్ చ్చియై మదియాదు *
అదిర్ కురల్ శంగత్తు * అళగర్ తమ్ కోయిల్ **
మది తవళ్ కుడుమి * మాలిరుమ్ శోలై *
పది అదు ఏత్తి * ఎళ్ళవదు పయనే -2.10.2

అందమైన యువతులను ఆనందించడంలో ఆసక్తి కలిగి ఉండడం అనే నీచమైన పురుషార్థాన్ని లెక్కించకుండా, ఘోషించే శంఖాల ధ్వనిని కలిగినది, సుందర బాహు స్వామికి ఆలయమై ఉన్నది, చంద్రుడు విహరించే శిఖరాలను కలిగినది అయిన తిరుమాలిరుం శోలై అనే క్షేత్రాన్ని కీర్తించి, తరించడమే పురుషార్థం.

84)పయస్ అల్ల శెయ్ దు * పయస్ ఇల్లై నెంజే! *
పుయల్ మళై వణ్ణర్ * పురిందుఱై కోయిల్ **

**మయల్ మిగు పొழ்ిల్ శూழ్ * మాలిరుమ్ శోలై *
అయల్ మలై అడైవదు * అదు కరుమమే -2.10.3**

ఓ మనసా! వర్షించే మేఘంవంటి వర్ణాన్ని కలిగిన స్వామి ఆశపడి వచ్చి వాసం చేసే చోటు, ఆకర్షణను మిక్కిలిగా కలిగిన తోటలు చుట్టూ కలిగిన చోటు అయిన తిరుమాలిరుం శోలై అనే క్షేత్రానికి దగ్గరలో ఉండే కొండను ఆశ్రయించడమే మనకు ఉద్దేశ్యం. ఉపయోగం లేని పనులను చేసి ఏమీ లాభం లేదు.

**85)కరుమ వస్ పాశమ్ * కழ்ిత్తు ఉழ్న్ఱు ఉయ్యవే *
పెరు మలై ఎడుత్తాస్ * పీడుఱై కోయిల్ **
వరు మ൹ழ్ తవழ్ుమ్ * మాలిరుమ్ శోలై *
తిరుమలై అదువే * అడైవదు తిఱమే -2.10.4**

కర్మలనే బలమైన మన పాశాలను తొలగి, మనం భగవానునకు కైంకర్యం చేయాలంటే, గోవర్ధన పర్వతాన్ని ఎత్తిన శ్రీ కృష్ణుడు ప్రీతి అంతా వ్యక్తం అయ్యేటట్లుగా వేంచేసి ఉండే సన్నిధి, వర్షించడానికి వచ్చే మేఘాలు సంచరించే చోటు అయిన తిరుమాలిరుం శోలై అనే క్షేత్రాన్ని ఆశ్రయించడమే తగినది.

**86)తిఱమ్ ఉడై వలత్తాల్ * తీ వినై పెరుక్కాదు *
అఱముయల్ ఆழ్ి * ప్పడైయవస్ కోయిల్ **
మఱువిల్ వణ్ శునై శూழ్ * మాలిరుమ్ శోలై *
పుఱ మలై శార * ప్పోవదు కిటియే -2.10.5**

పలు విధాలైన బలంతో మన దుష్కర్మలను పెంచుకోకుండా, ఆశ్రిత రక్షణం అనే ధర్మాన్ని ప్రవర్తింప జేసే సుదర్శనధారి అయిన స్వామి నిలచి ఉండే చోటు, నిర్మల జలాలు సమృద్ధిగా కలిగిన సెలయేళ్ళు ఉండే

చోటు అయిన తిరుమాలిరుం శోలై క్షేత్రానికి పక్కన ఉండే కొండను సమీపించడమే మంచి ఉపాయం.

**87)కిఱి ఎన నినైమిన్ * కీழ్మై శెయ్యాదే *
ఉఱి యమర్ వెణ్ణెయ్ * ఉణ్డవస్ కోయిల్ **
మఱియొడు పిణై శేర్ * మాలిరుమ్ శోలై *
నెఱి పడ వదువే * నినైవదు నలమే -2.10.6**

నీచమైన కార్యాలను చేయకుండా, ఇప్పుడు నేను చెప్పేది మంచి ఉపాయం అని భావించండి. అది ఏది? అంటే, ఉట్టిలో పెట్టిన వెన్నను ఆరగించిన స్వామి నిలచి ఉండే చోటు, తమ శిశువులతో పాటు ఆడు జింకలు సుఖంగా నివసించే చోటు అయిన తిరుమాలిరుం శోలై క్షేత్రానికి వెళ్లే మార్గంలో ప్రయాణించాలి అనే ఆశను ఒక్కటినే భావించడం మంచిది.

**88)నలమ్ ఎన నినైమిన్ * నరగ(ఴ్)న్దాదే *
నిలమునమ్ ఇడందాన్ * నీడుఱై కోయిల్ **
మలమఱు మది శేర్ * మాలిరుమ్ శోలై *
వలముఱై ఎయ్ దు * మరువుదల్ వలమే -2.10.7**

నరకంలో పడకుండా నేను చేసే ఈ ఉపదేశాన్ని మంచిది అని భావించండి. అది ఏమిటి? అంటే, పూర్వం వరాహ రూపాన్ని ధరించి, భూమిని ఉద్ధరించిన స్వామి నిత్య వాసం చేసే చోటు, నిర్మలమైన చంద్రుడు అందే చోటు అయిన తిరుమాలిరుం శోలై క్షేత్రాన్ని అనుకూలమైన మార్గంలో సమీపించి దానిని ఆశ్రయించడమే దృఢమైన ఉపాయం.

89)వలప్ శెయ్ దు వైగల్ * వలప్ కழియాదే *
వలప్ శెయ్యుప్ * ఆయ మాయవస్ కోయిల్ ****క
వలప్ శెయ్యుప్ వానోర్ * మాలిరుప్ శోలై *
వలప్ శెయ్ దు నాళుప్ * మరువుదల్ వழక్కే -2.10.8

కరణాలకు బలాన్ని కలిగించుకొని, వాటి బలాన్ని వ్యర్థం చేసుకోకుండా, మనకు మంచి చేసే గోపాలుడు, ఆశ్చర్యకరమైన లీలలకు చేసేవాడైన స్వామి వేంచేసి ఉండే చోటు, నిత్య సూరులు కూడా ప్రదక్షిణం చేసే చోటు అయిన తిరుమాలిరుం శోలై క్షేత్రాన్ని ఉద్దేశించి ప్రదక్షిణం మొదలైనవానిని చేస్తూ, నిత్యం సుఖంగా ఉండడం మంచిది.

90)వழక్కెన నినైమిస్ * వల్వినై మూழ్ కాదు *
అழక్కిడి అట్టాస్ * అమర్ పెరుప్ కోయిల్ **
మழ క్కళిట్రినప్ శేర్ * మాలిరుప్ జోలై *
తొழ క్కురుదువదే * తుణివదు శూదే -2.10.9

ఘోరమైన పాపాలలో మునిగిపోకుండా నేను చేసే ఈ ఉపదేశాన్ని న్యాయమని గ్రహించండి రాక్షస స్త్రీ అయిన నూతన వధించిన స్వామి వేంచేసి ఉండే మహిమ కలిగిన సన్నిధి, వయస్సులో ఉండే ఏనుగులు గుంపులుగా చేరి ఉండే చోటు అయినా తిరుమాలిరుం శోలై క్షేత్రాన్ని ఆరాధించాలని దృఢంగా నిశ్చయించుకోవడం గొప్ప ఉపాయం.

91)శూదు ఎన్ను కళవుప్ * శూదుప్ శెయ్యాదే *
వేద ముస్ విరిత్తాస్ * విరుంబియ కోయిల్ **
మాదుఱు మయిల్ శేర్ * మాలిరుప్ శోలై *
పోదు అవిழ్ మలైయే * పుగువదు పొరుళే -2.10.10

ఇది మంచి ఉపాయం అని భావించి, దొంగతనాన్ని, జూదాన్ని చేయకుండా, వేదాన్ని పూర్వం భగవద్గీత మొదలైన వాటి ద్వారా వివరించిన స్వామి ఆదరంతో నిలిచి ఉండే ఆలయం, ఆడ నెమళ్ళతో కలసి మగ నెమళ్ళు విహరించే చోటు, పూలు చక్కగా వికసించే కొండ అయిన తిరుమాలిరుం శోలై క్షేత్రాన్ని ఆశ్రయించడమే పురుషార్థం.

92) పొరుళ్ ఎట్టు ఇవ్వులగమ్ * పడైత్తవస్ పుగழ్ మేల్ ***
మరుళ్ ఇల్ వణ్ కురుగూర్ * వణ్ శడకోపస్ **
తెరుళ్ కొళ్ళ చ్చొన్న * ఓర్ ఆయిరత్తుళ్ ఇప్పత్తు *
అరుళ్ ఉడైయవస్ తాళ్ * అణైవిక్కుమ్ ముడిత్తే -2.10.11

ఎపుడైనా, ఏనాటికైనా ఉపయోగపడుతుంది అనే భావనతో ఈ లోకాన్ని సృష్టించిన భగవంతుని కళ్యాణ గుణాలను ఉద్దేశించి అజ్ఞానం ఏమాత్రం లేనివారు, అందమైన కురుకాపురిలో ఉండేవారు, ఉదారులు అయిన నమ్మాళ్వారులు అనుగ్రహించిన వేయి పాశురాలలో ఈ దశకం సంసార సంబంధాన్ని తీర్చి, కృపా సంపన్నుడైన భగవంతుని పాదాలను చేరుస్తుంది.

93)** **ముడి చ్చోదియాయ్ * ఉనదు ముగచ్చోదిమలర్ న్ద దువో?***
అడి చ్చోది నీ నిన్ఱ * తామరైయాయ్ అలర్ న్దదువో? **
పడి చ్చోది ఆడైయొడుమ్ * పల్ కలనాయ్ * నిస్ పైమ్బొస్
కడి చ్చోది కలందదువో? * తిరుమాలే! కట్టురైయే -3.1.1

ఓ శ్రీనాథా! నీ ముఖ కాంతి పైకి ప్రసరించి నీ కిరీట కాంతిగా వికసించిందా? నీ చరణాల కాంతి నీవు నిలిచి ఉండే ఆసన పద్మంగా విస్తరించిందా? విశాలమైన, అందమైన నీ నడుము కాంతి సహజమైన

ప్రకాశం కల పీతాంబరంగా, అనేక విధాల ఆభరణాలుగా వ్యాపించిందా? నాకు తెలియజేయి.

94)కట్టురైక్కిల్ తామరై * నిస్ కణ్ పాదమ్ కై ఒవ్వా *
శుట్టురైత్త నస్ పొస్ * ఉస్ తిరుమేని ఒళి ఒవ్వాదు **
ఒట్టురైత్తు ఇవ్వులగు ఉన్నై * ప్పుగళ్ వెల్లామ్ పెరుమ్బాలుమ్ *
పట్టురైయాయ్ ప్పుళ్ళెన్ట్రే * కాట్టుమాల్ పరంశోదీ! -3.1.2

ఓ పరంజ్యోతి స్వ్వరూపా! వివరించి పలికితే, నీ నేత్రాలు, పాదాలు, చేతులు అనే వీటికి తామర సమానం కాదు. నిప్పులో బాగా కాచి పుటం పెట్టిన మంచి బంగారం కూడా నీ దివ్య మంగళ రూపానికి సమానం కాదు. ఈ లోకంలోనివారు నిన్ను కీర్తిస్తూ చెప్పే ఉపమానాలు అర్థం లేనివే. అవి నీకు దోషాన్ని కలిగిస్తున్నాయి.

95)పరంశోది! నీ పరమాయ్ * నిస్ ఇగళ్ న్ద పిస్ * మట్రోర్
పరంశోది ఇన్మైయిస్ * పడి ఓవి నిగళ్ గిన్ట **
పరంశోది నిన్నుళ్ళే * పడర్ ఉలగమ్ పడైత్త * ఎమ్
పరంశోది! గోవిందా! * పణ్బురైక్క మాట్టేనే -3.1.3

ఓ పరంజ్యోతి స్వరూపా! నీవే పరాత్పరుడవై ఉన్నందున నీవు తప్ప ఇంకొక పరంజ్యోతి లేనందువల్ల, సాటి లేని పరంజ్యోతి అని ఉపనిషత్తుల చేత కీర్తింపబడే నీవు చేసిన సంకల్పంతో విశాలమైన లోకాలను పుట్టించిన నా పరంజ్యోతి స్వరూపా! గోవిందా! నీ స్వరూప స్వభావాలను నేను వర్ణించలేను.

96)మాట్టాదే ఆగిలుమ్ * ఇమ్మలర్ తలై మా ఞాలమ్ * నిస్
మాట్టాయ మలర్ పురైయుమ్ * తిరు ఉరువమ్ మనమ్ వైక్క **

మాట్టాద పల సమయ * మది కొడుత్తాయ్ * మలర్ త్తుళాయ్
మాట్టే నీ మనమ్ వైత్తాయ్ * మాఞాలమ్ వరుందాదే? -3.1.4

నీ నాభీ కమలం నుండి పుట్టిన పెద్దది అయిన ఈ లోకం, నీ రూపానికి తగిన పువ్వు వలే అందమైనది అయిన నీ దివ్య మంగళ రూపంలో ఆసక్తి కలిగినది కాకపోయినా, నువ్వు అనేక విధాలైన బాహ్య దృష్టి మతాలను సృష్టించి, ప్రచారం చేసి, మోహాన్ని కలిగించావు. నీవు లోక క్షేమంలో దృష్టి పెట్టకుండా, తులసి, పూలు మొదలైన భోగ్య వస్తువుల అనుభవంలోనే ఆసక్తి కలవాడవు అయి ఉన్నావు. ఆ విధంగా అయితే ఈ లోకం నశించదా?

97)వరుందాద అరుమ్ తవత్త * మలర్ కదిరిస్ శుడర్ ఉడంబాయ్
వరుందాద ఞానమాయ్ * వరంబిన్ఱి ముళ్ళదు ఇయన్ఱాయ్! **
వరుంగాలమ్ నిగళ్ కాలమ్ * కళ్ఱి కాలమాయ్ ఉలగై *
ఒరుంగాగ అళిప్పాయ్! శీర్ * ఎంగు ఉలక్క ఓదువనే? -3.1.5

స్వాభావికమైన, గొప్ప తపఃఫలం అనదగిన, వ్యాపించిన కిరణాలను కల తేజోమయ దివ్య మంగళ విగ్రహాన్ని కలవాడవై, స్వాభావికమైన జ్ఞానాన్ని కలవాడవై, అవధి లేని, అంతటా వ్యాపించి ఉండే దేవా! రాబోయే కాలం, వర్తమాన కాలం, భూతకాలం అనే మూడు కాలాలకు నిర్వాహకుడవై, జగత్తును ఒకేవిధంగా రక్షించేవాడా! నీ కళ్యాణ గుణాలను ఏ విధంగా నేను వర్ణించగలను?

98)ఓదువార్ ఓత్తెల్లామ్ * ఎవ్వులగత్తు ఎవ్వైయుమ్ *
శాదువాయ్ నిస్ పుగళ్ఱిస్ * తగై అల్లాల్ పిఱిదిల్లై **
పోదు వాళ్ పునమ్ తుళాయ్ * ముడియినాయ్! పూవిస్ మేల్ *
మాదు వాళ్ మార్బినాయ్! * ఎస్ శొల్లి యాస్ వాళ్ త్తువనే? -3.1.6

వేదాలను అధ్యయనం చేసేవారు వల్లించే అన్ని వేదాలు, లోకాలలో అంతటా ఉండే అన్ని శాస్త్రాలు సత్యాన్ని పలికేవై, నీ గుణకీర్తనాన్ని తప్ప వేరు ఏమీ వర్ణించ లేవు. పూలు చక్కగా వికసించే సారవంతమైన నేల నుండి పుట్టిన తులసితో కూర్చిన మాలికను సరస్సులో అలంకరించుకొన్న స్వామీ! పద్మంలో అవతరించిన లక్ష్మీదేవిని వక్షఃస్థలంలో కలవాడా! నిన్ను ఏమని చెప్పి కీర్తించగలను?

99)వాழ்త్తువార్ పలర్ ఆగ * నిన్నుళ్ళే నాన్మొగనై *
మూழ్ంత్త నీర్ ఉలగెల్లామ్ * పడై ఎన్టు ముదల్ పడైత్తాయ్! **
కేళழ్ ంత్త శీర్ అరస్ ముదలా* క్కిళర్ దెయ్ వమాయ్ క్కిళర్ న్దు *
శూழ్ ంత్తు అమరర్ తుదిత్తాల్ * ఉస్ తోల్ పుగழ్ మాశూణాదే? -3.1.7

నిన్ను స్తుతించేవారు పలువురు ఉండడం కోసం కారణం జలంతో నిండిన సముద్రంలో "ఈ లోకాలను అన్నిటిని సృష్టించు" అని నీ సంకల్పంతో బ్రహ్మను ముందుగా సృష్టించావు. జ్ఞానం మొదలైన యొక్క గొప్ప గుణాలను కల శివుడు మొదలైన దేవతలు, ఇంకా మిక్కిలి శక్తి కలిగిన దేవతలు ప్రయత్నించి, నీ ఒక్కొక్క గుణాన్ని గ్రహించి, నిన్ను స్తుతించినా, వారు చేసే ఆ స్తుతి పరిపూర్ణం కాదు. అందువల్ల అది నీ కీర్తికి కళంకమే కలిగిస్తుంది.

100)మాశూణా చ్చుడర్ ఉడంబాయ్ * మలరాదు కువియాదు *
మాశూణా ఞానమాయ్ * ముழ్దుమాయ్ ముழ్దు ఇయన్టాయ్! **
మాశూణా వాస్ కోలత్తు * అమరర్ కోస్ వழ్ిప్పట్టాల్ *
మాశూణా ఉన పాద * మలర్ చ్చేది మழ్ుజ్గాదే? -3.1.8

కళంకం కొంచెం కూడా లేని, జ్యోతిర్మయమైన దివ్యమంగళ విగ్రహాన్ని కలవాడవై, సంకోచం, వికాసం అనేవి లేకుండా, సంశయం,

విపర్యయం మొదలైన దోషాలు లేకుండా ఉండే జ్ఞానాన్ని కలవాడవై, సకల పదార్థాలకు నిర్వాహకుడవై, అన్నిటికీ ఆశ్రయంగా ఉండేవాడవైన స్వామీ! ఏ దోషం లేని, ప్రాకృతాలు కాని జ్ఞానం మొదలైన భూషణాలను కలిగి, దేవతలకు ప్రభువువైన బ్రహ్మ నిన్ను స్తోత్రం చేసినప్పటికీ, దాని వల్ల ఏ దోషం లేని ఈ పాదారవిందం కలంకం పొందుతుంది కదా.

**101)మ(ర్)ఱ్ఱై వైనుదియ * శక్కర నల్ వలత్తైయాయ్ *
తో(ర్)ఱ్ఱుమ్ కాదల్ కళిఱు అళిప్పాస్ * పుళ్ ఊర్ న్దు తోన్ఱినైయే **
మ(ర్)ఱ్ఱై ఞానమే * పడైయాగ మలర్ ఉలగిల్ *
తో(ర్)ఱ్ఱుమ్యాయార్ క్కళిత్తాల్ * ఉస్ శుడర్ చ్చోది మఱైయాదే? -3.1.9**

నిన్ను ఆరాధించాలి అనే మిక్కిలి భక్తిని కల గజేంద్రుని రక్షించడం కోసం పదును తగ్గని చక్రాయుధాన్ని కుడిచేత ధరించినవాడవై గరుడుని ఎక్కి ఈసరస్సు తీరంలో ప్రత్యక్షం అయినావు. ఇది నీకు తగినదే. నీవు ఈ విధంగా కాకుండా, వ్యర్థం కాని నీ సంకల్పాన్ని ఆధారంగా చేసుకొని విశాలమైన ఈ జగత్తులో భక్తులను కాపాడితే, అది నీ గొప్ప తేజస్సుకు లోటు కదా.

**102) మఱై ఆయ నాల్ వేదత్తుళ్ నిన్ఱ * మలర్ చ్చుడరే! *
ముఱైయాల్ ఇవ్వులగెల్లామ్ * పడైత్తు ఇడందు ఉణ్డుమిఴ్న్దు
అళందాయ్! **
పిఱై ఏఱు శడైయానుమ్ * నాన్ముగనుమ్ ఇందిరనుమ్ *
ఇఱై ఆదల్ అటిందేట్ర * వీట్రిరుత్తల్ ఇదు వియప్పే? -3.1.10**

రహస్యాలైన అర్థాలను కల నాలుగు వేదాల అంతరార్థంగా ప్రకాశించే తేజః స్వరూపా! క్రమ ప్రకారం ఈ లోకాలను అన్నిటిని సృష్టించి, ప్రళయకాలంలో సముద్రం నుండి ఉద్ధరించి, కడుపులో

పెట్టుకుని కాపాడి, వామనమూర్తిపై వీటిని కొలిచిన స్వామీ! జటలపై చంద్రుని ధరించిన శివుడు, బ్రహ్మ, ఇంద్రుడు నీ ఈశ్వరత్వాన్ని తెలిసికొని స్తుతించేటట్లు నీవు వేంచేసి ఉండే ఈ సన్నివేశం ఆశ్చర్యకరమా? కానే కాదు.

103) వియప్పాయ వియప్పిల్లా * మెయ్ ఞాన వేదియనై ***
శయ ప్పుగழ్ఞార్ పలర్ వాழ్ఞ్ద* తడమ్ కురుగూర్ శడకోపన్ *
తుయక్కిన్ఱి త్తొழ్ఞుదు ఉరైత్త * ఆయిరత్తుళ్ ఇప్పత్తుమ్ *
ఉయక్కొండు పిఱప్పఱుక్కుమ్ * ఒలి మున్నీర్ ఞాలత్తే -3.1.11

మిగిలినవారి విషయంలో ఆశ్చర్యాన్ని కలిగించే విషయాలు భగవంతుని విషయంలో ఆశ్చర్యం కలిగించవు. ఆ స్వామి సత్యాన్ని ప్రతిపాదించే వేదాల చేత తెలియబడుతున్నాడు. అటువంటి స్వామిని, వైరాగ్యంలో కీర్తిని కలవారైన మహనీయులు పలువురు నివసించే కురుకాపురికి నాయకులైన నమ్మాళ్వారులు ఆ స్వామిని సేవించి ఏ దోషం లేకుండా ఉండేటట్లు పాడిన వేయి ఈ పాశురాలలో ఈ పది పాశురాలు, ఘోషించే సముద్రాన్ని కలిగిన ఈ భూలోకంలో ఉండే సంసారులను తరింప చేసి, వారి సంసార బంధాన్ని లేకుండా చేస్తాయి.

104) మున్నీర్ ఞాలమ్ పడైత్త * ఎమ్ముగిల్ వణ్ణనే! ***
అన్నాళ్ నీ తంద * ఆక్కైయిస్ వழ్ఞి ఉழ్ఞల్వేస్ **
వెన్నాళ్ నోయ్ వీయ * వినైగళై వేర్ అఱ ప్పాయ్ న్దు *
ఎన్నాళ్ యాస్ ఉన్నై * ఇని వందు కూడువనే? -3.2.1

సముద్రం చేత చుట్టబడి ఉండే ఈ లోకాన్ని సృష్టించిననా మేఘ వర్ణా! అప్పుడు సృష్టికి కాలంలో నీవు నాకు ప్రసాదించిన శరీరమనే దారిలోనే తిరిగి చెడిపోతున్నాను. తెలిసిన తరువాత పరితాపాన్ని నేను

పొందే ఈ సమయంలో నా వ్యాధులన్నీ తీరేటట్లు నా కర్మ బంధాలను పూర్తిగా లేకుండా నీవు చేయగా, ఆ విధంగా మహోపకారకుడవైన నిన్ను ఇక ఏనాడు నేను వచ్చి చేరగలను?

105)వస్ మా వైయమ్ అళంద * ఎమ్ వామనా! * నిస్
పన్మా మాయ ప్పల్ పిఱవియిల్ * పడిగిన్ట యాస్ **
తొన్మా వల్వినై * త్తొడర్ కళై ముదల్ అరిందు *
నిస్ మా తాళ్ శేర్ న్దు * నిఱ్పదు ఎన్ఱొన్టుకొలో? -3.2.2

మిక్కిలి దృఢమైన, విశాలమైన భూమిని కొలిచిన నా వామనమూర్తీ! నీలీలలకు ఉపయోగపడేటట్లు అనేక విధాలైన గుణాలను, కార్యాలను కలిగి ఉండే కారణం చేత అనేక విధాలుగా ఉండే మహామాయ అనే మూల ప్రకృతిని కారణంగా కల పలు జన్మలలో నేను పడి ఉన్నాను. నేను పూర్వం చేసిన పలు బలమైన పాపాల పరంపరను సమూలంగా ఖండించి, ప్రాప్యుడవైన నీ గొప్పవైన చరణాలను ఆశ్రయించి, నేను స్థిరంగా ఉండగలగడం ఏనాడో కదా!

106)కొల్లా మాక్కోల్ * కొలై శెయ్ దు పారత ప్పోర్ *
ఎల్లా చ్చేనైయుమ్ * ఇరు నిలత్తు అవిత్త ఎందాయ్! **
పొల్లా ఆక్క్కియిస్ * పుణర్వినై అఱుక్కలఱా *
శొల్లాయ్ యాస్ ఉన్నై * చ్చార్వదోర్ శూళ్ చ్చియే -3.2.3

చంపడానికి సాధనం కాని, గుర్రాలను తోలే తోలు కర్రతో శత్రువులను చంపి, భారత యుద్ధంలో సేనను అంతటినీ ఈ విశాలమైన భూమిలో నశింప జేసిన స్వామీ! దుఃఖం కలగడానికి సాధారణమైన శరీరం, కర్మ సంబంధం అనే వీనిని లేకుండా చేసుకోవాలన్నా, అది వీలు

కాదు. వీటిలో తగులుకుని ఉండే నేను సర్వశక్తి అయిన నిన్ను చేరడానికి తగిన ఉపాయాన్ని చెప్పు.

107)శూழ்ச్చి ఞాన * చ్చుడర్ ఒళి ఆగి * ఎన్దుమ్
ఏழ్ చ్చి క్కేడిన్టి * ఎంగణుమ్ నిఱైంద ఎందాయ్! **
తాழ్ చ్చి మట్రెంగుమ్ తవిర్ న్దు * నిన్ తాళిణై క్కీழ్
వాழ్చ్చి * యాన్ శేరుమ్ * వగై అరుళాయ్ వందే -3.2.4

అన్నిటినీ తనవైపు ఆకర్షించే విలక్షణమైన జ్ఞానాన్ని కలవాడవై, ఎల్లప్పుడు సంకోచ వికాసాలు లేకుండా అంతటా నిండి ఉండే స్వామీ! నీ విషయంలో తప్ప ఇక ఎవరికి లోబడి ఉండడం విడిచిపెట్టి, నీ రెండు పాదాల కింద శ్రేయస్సును పొందే స్థితిని నేను పొందగలిగే విధానాన్ని నా ముందుకు వచ్చి చెప్పు.

108)వందాయ్ పోలే * వందు ఎన్ మనత్తినై నీ *
శిందామల్ శెయ్యాయ్ * ఇదువే ఇదు ఆగిల్ **
కొందార్ కాయావిన్ * కొழ్ల మలర్ త్తిరు నిఱత్త
ఎందాయ్! * యాన్ ఉన్నై * ఎంగు వందు అణుకిఱ్ఱనే? -3.2.5

ప్రహ్లాదుని, గజేంద్రుని రక్షించిన విధంగా వచ్చి నా మనసు శిథిలం కాకుండా ఉండేటట్లు నీవు చేయడం లేదు. ఈ విధంగా నీవు నన్ను రక్షించకుండానే ఉంటే, గుత్తులు నిండిన అగిసె పూల రంగువంటి రంగును కల ఓ స్వామీ! నిన్ను దర్శిస్తే తప్ప నిలువలేను నేను, నిన్ను ఎక్కడికి వచ్చి సమీపించగలను?

109)కిఱ్ఱిన్ కిళ్ళేన్ ఎన్టిలన్ * మున నాళాల్ *
అఱ్ఱ శారంగళ్ అవై * శువైత్తు అగన్ట్టు ఒழిన్దేన్ **

పఱ్పల్లాయిరమ్ * ఉయిర్ శెయ్ ద పరమా! * నిస్
నఱ్పొస్ శోది త్తాళ్ * నణుగువదు ఎఱ్ఱాన్టే? -3.2.6

గడచిన కాలంలో నేను మంచి పనులను చేయాలని ప్రయత్నించలేదు, చెడుపనులను చేయకూడదని ప్రయత్నించలేదు. అల్పమైన విషయాలలో ఆసక్తిని కలవాడనై నీకు దూరం అయ్యాను. లెక్కకు మించిన ప్రాణులను సృష్టించిన పరమాత్మా! గొప్పవైన, చక్కని ప్రకాశాన్ని కల నీ చరణాలను ఏనాటికి సమీపించ గలను?

110)ఎఱ్ఱాన్టు నామిరుందు ఇరుందు * ఇరంగి నెంజే! *
మెయ్ ఞానమ్ ఇన్ది * వినై ఇయల్ పిఱప్పఱ్ఱుద్ది **
ఎఱ్ఱాన్టుమ్ ఎంగుమ్ * ఒళివఱ నిఱైందు నిన్ద *
మెయ్ ఞాన చ్చోది * క్కణ్ణనై మేవుదుమే -3.2.7

ఓ మనసా! నిరంతరంగా చింతించి, యథార్థమైన జ్ఞానం లేనందువల్ల పాప ఫలంగా కలిగిన జన్మలలో చిక్కుకొని, ఇదే యాత్రగా కల మనం, ఎల్లప్పుడూ అంతట ఏ లోటూ లేకుండా నిండి ఉండేవాడు, విశదమైన జ్ఞానాన్ని కలవాడు అయిన శ్రీకృష్ణుని ఏనాడు సమీపించ గలమో కదా!

111)మేవు తున్ప వినైగళై * విడుత్తుమిలేస్ *
ఓవుదలిన్ది * ఉస్ కఱ్ఱల్ వణంగిట్రిలేస్ **
పావు తొల్ శీర్ క్కణ్ణా! * ఎస్ పరంశుడరే! *
కూవుగిన్ఱేస్ కాణ్బాస్ * ఎంగు ఎయ్ ద క్కూవువనే? -3.2.8

పలు విధాలైన దుఃఖాలను కలిగించే పాపాలను తపస్సు మొదలైనవాని ద్వారా పోగొట్టుకున్నవాడను కాను. నిరంతరంగా నీ చరణాలను సేవించినవాడను కాను. సర్వత్ర వ్యాపించిన, సహజమైన

కల్యాణ గుణాలను కల శ్రీకృష్ణా! , నేను కోరదగిన గొప్ప పరంజ్యోతి స్వరూపా! నిన్ను దర్శించడం కోసం ఆక్రందిస్తున్నాను. నిన్ను ఎక్కడ కలువగలను?

112)కూవి క్కూవి * క్కొడు వినై తూట్రుళ్ నిన్ఱు *
పావియేస్ పల కాలమ్ * వళ్ళి తిగైత్తు అలమరుగిన్ఱేస్ **
మేవి అన్ఱు ఆనిరై కాత్తవస్ * ఉలగమెల్లామ్ *
తావియవమ్మానై * ఎంగిని త్తలై ప్పెయ్ వనే? -3.2.9

ఘోరమైన పాపాలకు నిలయమై, ప్రవేశిస్తే ఇక బయటకు రావడానికి సాధ్యం కాని సంసారమనే గోతిలో చిక్కుకొని, అనేక పర్యాయాలు దారి కనిపించక నేను సంకట పడుతున్నాను. పాపిని అయిన నేను ఒకానొక సమయంలో ఆశపడి గోవులను కాచివాడు, త్రివిక్రముడై లోకాలను అన్నిటిని కొలిచినవాడు అయిన స్వామిని ఇక పలుమార్లు ఆక్రందించి, ఎప్పుడు సమీపించ గలను?

113)తలై ప్పెయ్ కాలమ్ * నమన్తమర్ పాశమ్ విట్టాల్ *
అలైప్పుణ్ణుమ్ * అవ్వల్లలెల్లామ్ అగల **
కలై ప్పల్ ఞానత్తు * ఎస్ కణ్ణనై క్కణ్డు కొణ్డు *
నిలై ప్పెట్రు ఎన్నెఞ్ఞమ్ * పెట్రదు నీడుయిరే -3.2.10

యమభటులు వచ్చి సమీపించే కాలంలో కాల పాశాన్ని ప్రయోగిస్తే, అప్పుడు పడే అల్లాడడం అనే బాధ అంతా తీరేటట్లు, పలు శాస్త్రాల ద్వారా తెలియదగిన నా శ్రీకృష్ణుని దర్శించి, నా మనసు కుదుట పడింది, ఆత్మ కూడా నిత్యత్వం పొందింది.

114) ** ఉయిర్గళ్ ఎల్లా * ఉలగ ముడైయవనై *
కుయిల్ కొళ్ శోలై * తెన్ కురుగూర్ చ్చడకోపన్ **
శెయిరిల్ శొల్లిశైమాలై * ఆయిరత్తుళ్ ఇప్పత్తుమ్ *
ఉయిరిస్ మేల్ ఆక్కై * ఊనిడై ఒళ్ళివిక్కుమే -3.2.11

సకల జీవరాసులకు, సకల లోకాలకు స్వామి అయిన భగవంతుని గూర్చి కోయిలలు చేరి ఉండే తోటలను చుట్టూ కలిగిన, అందమైన కురుకాపురికి నాయకులైన నమ్మాళ్వార్ అనుగ్రహించినవి, ఏ దోషం లేనివి, శబ్దాలతో, రాగాలతో కూడిన వేయి పాశురాలలో ఈ పది పాశురాలు ఆత్మను అంటుకుని ఉండే మాంససమయమైన ఈ శరీరాన్ని లేకుండా చేస్తాయి.

115)*శెంజొఱ్కివిగాళ్!ఉయిర్కాత్తాట్చెయ్ మిస్*తిరుమాలిరుమ్ శోలై*
వంజ క్కళ్వస్ మా మాయస్ * మాయక్కవియాయ్ వందు ** ఎస్
నెంజుముయిరుమ్ ఉళ్ కలందు * నిన్దారజియా వణ్ణమ్ * ఎస్
నెంజుమ్ ఉయిరు మవై ఉణ్డు * తానే ఆగి నిఱైందానే -10.7.1

అందమైన వాక్కును కల కవులారా! మిమ్ములను మీరు జాగ్రత్తగా కాపాడుకుంటూ కవిత్వాన్ని చెప్పండి. ఎందుకంటే, తిరుమాలిరుం శోలై ఈ క్షేత్రంలో ఉండే వంచకుడు, చోరుడు, మాయావి అయిన స్వామి "ఓ నమ్మాళ్వార్లూ! మీ చేత ఒక స్తుతిని పాడించు కొంటాను" అని గబుక్కున వచ్చి, నా హృదయం లోపల, ప్రాణం లోపల కలిసిపోయాడు. పక్కన ఉండే లక్ష్మీదేవి మొదలైనవారెవ్వరూ కూడా తెలియ లేని విధంగా నా హృదయాన్ని, ప్రాణాన్ని కబళించి, సర్వం తానై నాలో నిండి ఉన్నాడు.

**116)తానే ఆగినిఱైందు * ఎల్లా ఉలగుముయిరుమ్ తానేయాయ్ *
తానే యా నెన్బానాగి * త్తన్నై త్తానే తుదిత్తు * ఎనక్కు
త్తేనే పాలే కన్నలే అముదే * తిరుమాలిరుమ్ శోలై *
కోనే ఆగి నిన్ఱొళిన్దాన్ * ఎన్నై ముట్రుమ్ ఉయిరుణ్డే** -10.7.2

నా ఆత్మను సంపూర్ణంగా గ్రహించి, తానే సంపూర్ణంగా నిండి ఉన్నాడు. సమస్త లోకాలకు అంతరాత్మ తానే అన్నట్లుగా అయినాడు. నా ద్వారా తనను తానే స్తుతించు కొని, నాకు తేనే, పాలు, కలకండ, అమృతం, ఇంకా సర్వ విధాలైన భోగ్య పదార్థాలుగా తిరుమాలిరుం శోలైలోని స్వామి అయినాడు.

**117)ఎన్నై ముట్రుముయిర్ ఉణ్డు * ఎస్ మాయ ఆక్కై ఇదనుళ్ పుక్కు *
ఎన్నై ముట్రుమ్ తానేయాయ్ * నిన్ట మాయ అమ్మాస్ శేర్ **
తెన్నస్ తిరుమాలిరుమ్ శోలై * త్తిశై కై కూప్పి చ్చేర్ న్ద యాస్ *
ఇన్నుమ్ పోవేనే కొలో? * ఎస్ కొల్ అమ్మాస్ తిరువరుళే? -10.7.3**

నన్ను పూర్తిగా అనుభవించి, ఇంతటితో ఆగకుండా నా ప్రాకృతమైన శరీరం లోపల కూడా చొచ్చుకొనిపోయాడు. దేహం మొదలైన నా అనుబంధాలన్ని తానే అనదగినట్లు ఉండే మాయావి అయిన ఈ భగవంతుడు ఉండే దక్షిణ దిక్కులోని ఈ తిరుమాలిరుం శోలై ఈ క్షేత్రం వైపు అంజలి చేసి ఆశ్రయించిన నేను దీనిని వదలిపెట్టి ఇంకొక చోటికి పోవాలని భావిస్తానా? స్వామి కృప ఎంత గొప్పది!

**118)ఎస్ కొల్ అమ్మాస్ తిరువరుళ్ కళ్? *
ఉలగుమ్ ఉయిరుమ్ తానేయాయ్ *
నన్గెన్నుడలమ్ కైవిడాస్ *
ఈలత్తూడే నడందు ఉఱక్కి **

**తెస్ కొళ్ తిశైక్కు త్తిలదమాయ్ నిన్ట *
తిరుమాలిరుమ్ శోలై *
నంగళ్ కున్టమ్ కైవిడాస్ *
నణ్ణా అశురర్ నవియవే -10.7.4**

సకల జగత్తులు, సర్వ ప్రాణులు తానే అనేటట్లు వాటికి అంతర్యామిగా ఉండి, తనకు విముఖులై ఉండే అసురులు నశించేటట్లు భూమిలో అంతటా పర్యటించి, విహరించి, దక్షిణ దిక్కునకు తిలకంవలె ఉండే తిరుమాలిరుం శోలై అనే మన కొండను విడువకుండా ఉండే స్వామి నా శరీరాన్ని కూడా విడువకుండా ఉన్నాడే! స్వామి కృప ఎంత గొప్పది!

**119)నణ్ణా వశురర్ నలివు ఎయ్ ద * నల్ల వమరర్ పొలివు ఎయ్ ద *
ఎణ్ణాదనగళ్ ఎణ్ణుమ్ * నస్ మునివర్ ఇన్బమ్ తలై చ్చిఅప్ప **
పణ్ణార్ పాడల్ ఇస్ కవిగళ్ * యానాయ్ త్తన్నై త్తాస్ పాడి *
తెన్నా వెన్నుమ్ ఎన్నమ్మాస్ * తిరుమాలిరుమ్ శోలైయానే -10.7.5**

తనను దరి చేరని అసురులు నాశాన్ని పొందేటట్లు, తనను ఆశ్రయించిన దేవతలు శ్రేయస్సును పొందేటట్లు, భగవంతునకు ఇంకా ఇంకా గుణ విభూతులు కలగాలి అని కోరే గొప్ప మునులు విని గొప్ప ఆనందం పొందేటట్లు సంగీతంతో పొందికను కల పాటలైన మధురమైన కృతులతో తానే నేనుగా మారి, తనను తాను పాడుకొని ఆహా! ఆహా! అని సంతోషించే స్వామి ఎక్కడ ఉన్నాడు? అంటే, తిరుమాలిరుం శోలై అనే క్షేత్రంలో ఉన్నాడు.

**120)తిరుమాలిరుమ్ శోలైయానే ఆగి * చ్చెఱ్ఱు మూవులగుమ్ * తస్
ఒరు మా వయిట్రినుళ్ళే వైత్తు * ఊళ్గి ఊళ్గి తలై అళిక్కుమ్ **

**తిరుమాలెన్నై ఆళు మాల్ * శివనుమ్ పిరమనుమ్ కాణాదు *
అరు మాలెయ్ దు అడి పరవ * అరుళై ఈంద అమ్మానే -10.7.6**

శివునకు, బ్రహ్మకు భగవంతుడు అందనందున వారు గొప్ప భక్తిభావాన్ని కలిగినవారై, తన చరణాలను భజింపగా, వారిని అనుగ్రహించిన స్వామి విలక్షణాలైన ముల్లోకాలను సాటి లేని తన పెద్ద బొజ్జలో పెట్టుకొని ప్రతి కల్పంలోను రక్షించే శ్రీనాథుడు తిరుమాలిరుం శోలై అనే క్షేత్రంలో నిలచిన వాడై, నన్ను ఏలు కోవడంలో చాలా ఆసక్తిని కలిగి ఉన్నాడు.

**121)అరుళై ఈ ఎస్ అమ్మానే! ఎన్నుమ్ * ముక్కణమ్మానుమ్ *
తెరుళ్ కొళ్ పిరమస్ అమ్మానుమ్ * దేవర్ కోనుమ్ దేవరుమ్ **
ఇరుళ్ కళ్ కడియుమ్ మునివరుమ్ * ఏత్తుమ్ అమ్మాస్ తిరుమలై *
మరుళ్ కళ్ కడియుమ్ మణి మలై * తిరుమాలిరుమ్ శోలై మలైయే -
10.7.7**

"స్వామీ! నీ అనుగ్రహాన్ని ప్రసాదించు" అని ప్రార్థించే శివుడు, బ్రహ్మ, ఇంద్రుడు, దేవతలు, అజ్ఞానం అనే అంధకారాన్ని లేకుండా చేసే మునులు సుతించే స్వామి ఉండే గొప్ప పర్వతం ఏది? అంటే, ప్రాప్య ప్రాప్తికి విరోధులైన అవిద్య మొదలైనవాటిని నశింపజేసే అందమైన పర్వతం అయిన తిరుమాలిరుం శోలై పర్వతమే.

122) ** **తిరుమాలిరుమ్ శోలై మలైయే * తిరుప్పాఱ్కడలే ఎస్ తలైయే *
తిరుమాల్ వైకుందమే * తణ్ తిరువేంగడమే ఎనదుడలే **
అరు మా మాయత్తు ఎనదుయిరే * మనమే వాక్కే కరుమమే *
ఒరు మా నొడియుమ్ పిరియాస్ * ఎస్ ఊళి ముదల్వస్ ఒరువనే
- 10.7.8**

తిరుమాలిరుం శోలై పర్వతంతోనూ, పాలసముద్రంతోనూ సమానంగా నా తలను, శ్రీవైకుంఠంతోనూ, చల్లని వేంకటాచలంతోనూ సమానంగా నా దేహాన్ని, విడువడానికి సాధ్యం కాని ప్రకృతితో కూడి ఉండే నా ఆత్మను, మనస్సును, వాక్కును జగత్ కారణ భూతుడైన సర్వేశ్వరుడు ఒకడు అర క్షణం కూడా విడువలేకుండా ఉన్నాడు.

**123)ఊழி ముదల్వన్ ఒరువనే ఎన్నుమ్ * ఒరువన్ ఉలగు ఎల్లామ్ *
ఊழி తోఱుమ్ తన్ ఉళ్ళే * పడైత్తు క్కాత్తు క్కెడుత్తు ఉழలుమ్ **
ఆழிవణ్ణన్ ఎన్నమ్మాన్ * అందణ్ తిరుమాలిరుమ్ శోలై *
వాழி మనమే కైవిడేల్ * ఉడలు ముయిరుమ్ మంగ ఒట్టే** -10.7.9

సకలజగత్తుకు కారణమైనవాడు అని చెప్పబడే అద్వితీయుడు సకల లోకాలను ప్రతి కల్పంలో తన సంకల్పంలోని ఒక అల్పభాగంతో సృష్టించి, రక్షించి, సంహరిస్తూ ఉండేవాడు, సముద్రం వలె గంభీరమైన స్వభావం కలవాడు అయినాఆ భగవంతుడు నివసించే చక్కని, చల్లని తిరుమాలిరుం శోలై అనే క్షేత్రాన్ని, ఓ మనసా! విడిచి పెట్టకు. ఆశ్రయించి తరించు. స్వామీ! నా దేహాన్ని, ప్రాణాన్ని ఏవగించుకుని, విడిచిపెట్టు.

**124)మంగ ఒట్టుమ్ మా మాయై * తిరుమాలిరుమ్ శోలై మేయ *
నంగళ్ కోనే! యానే నీ ఆగి * ఎన్నై అళిత్తానే! **
పొంగుఐంబులనుమ్ పొఱి యైందుమ్ * కరుమేందిరియమ్ ఐంబూదమ్ *
ఇంగివ్వుయిరేయ్ పిరకిరుది * మానాంగార మనంగళే -10.7.10**

తిరుమాలిరుం శోలై ఈ క్షేత్రంలో చేసి ఉండే స్వామీ! నేనే నీపై నన్ను పాలించిన దేవా! భ్రమను కలిగించే శబ్దాది ఇంద్రియాలు అయిదు, జ్ఞానేంద్రియాలు అయిదు, కర్మేంద్రియాలు ఐదు, పంచభూతాలు, ఈ సంసార దశలో జీవునితో కలసి ఉండే మూల ప్రకృతి, మహాన్,

అహంకారం, మనసు అనే 24 తత్వాలు రూపంలోని మహామాయను తొలగించడానికి నీవు అంగీకరించు.

125) ** **మానాంగార మనం కెడ * ఐవర్ వస్ కైయర్ మంగ ***
తానాంగారమాయ్ ప్పుక్కు * త్తానే తానే ఆనాయై **
తేనాంగార ప్పొళిల్ కురుగూర్ * శడకోపస్ శొల్లాయిరత్తుళ్ *
మానాంగారత్తివై పత్తుమ్ * తిరుమాలిరుమ్ శోలై మలైక్కే -10.7.11

మహత్తు, అహంకారం మనస్సు మాసి పోయేటట్లు, మిక్కిలి బలం కలిగిన ఇంద్రియాలు అయిదు అణగి పోయేటట్లు, తానే అభిమానియై ప్రవేశించి, ఆత్మ ఆత్మీయాలు అన్ని తానే అనేటట్లుగా ఉండే స్వామిని గూర్చి తేనెను తాగి, ధ్వనించే తుమ్మెదలతో నిండిన తోటలను కల కురుకాపురికి నాయకులైన నమ్మాళ్వారులు అనుగ్రహించిన వేయి పాశురాలలో, మహత్తు, అహంకారం మొదలైనవాని రూపమైన ప్రకృతి తొలగడం కోసం చెప్పబడిన ఈ పది పాశురాలు సుందర బాహుస్వామికి అంకితం చేయబడ్డాయి.

126)తిరుమాలిరుమ్ శోలై మలై * ఎట్టేస్ ఎన్న *
తిరుమాల్ వందు * ఎస్ నెంజు నిఱైయ ప్పుగుందాస్ **
కురు మా మణి ఉందు పునల్ * పొన్నిత్తెస్ పాల్ *
తిరుమాల్ శెన్ఱు శేర్విడమ్ * తెస్ తిరుప్పేరే -10.8.1

"తిరుమాలిరుం శోలై పర్వతం" అని ఆ పర్వతం పేరును యాదృచ్ఛికంగా చెప్పాను. దానినే నెపంగా తీసుకుని స్వామి నా మనసులో నిండుగా ప్రవేశించాడు. ఇటువంటి లక్ష్మీ నాథుడు సుఖంగా నివాసం చేసే చోటు ఏది? అంటే, గొప్ప మాణిక్యాలు నిండుగా ఉండే

ప్రవాహాన్ని కలిగిన కావేరీ నదికి దక్షిణ దిక్కులో ఉండే అందమైన తిరుప్పేర్ నగర్ అనే క్షేత్రం.

127)తిరుప్పేర్ నగరాస్ * తిరుమాలిరుమ్ శోలై *
పొరుప్పే ఉళైగిన్ట పిరాస్ * ఇన్టు వందు **
ఇరుప్పేనెన్టు * ఎస్ నెంజు నిళైయ ప్పుగుందాస్ *
విరుప్పే పెట్రు * అముదముణ్డు కళిత్తేనే -10.8.6

తిరుప్పేర్ నగర్, తిరుమాలిరుం శోలై మొదలైన పలు నివాస స్థలాలను కలవాడు ఈనాడు నా దగ్గరకు వచ్చి "నేను నీ లోనే ఉంటాను" అని తాను పరిపూర్ణుడు అయ్యేటట్లుగా నా హృదయంలో ప్రవేశించాడు. అతని అభిమానాన్ని పొంది, అమృతపానం చేసిన విధంగా నేను ఆనందాన్ని పొందాను.

ssss